www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు :
☎ 82474 67562
Email Id : nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక



| సంపుటి : 14 | సంచిక : 71 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3,బుధవారం,జూన్, 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 71 | Rangareddy | Editor : Aela.Purushotham | 3,Wednesday,June,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# "పుట్టుక నీది... చావు నీది, బతుకంతా దేశానిది"













హైదరాబాద్,జూన్ 2,(నగరనిజం) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగం...మిత్రులారా...తెలంగాణ స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల ఉద్యమంలో ఎందరో అమరులయ్యారు. మరెందరో పోరాట యోధులుగా నిలిచారు. వారి త్యాగాలకు, తెగువకు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. కోటి రతనాల వీణ.. నా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ప్రతి ఏటా త్యాగాల చరిత్రను స్మరిస్తూ, రేపటి భవిష్యత్ కు దిశానిర్దేశం చేసుకునే ఒక భావోద్వేగ సందర్భం జూన్ 2.మనం కలలు కన్న స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన ఆనాటి ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్, నాటి యు.పి.ఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీలకు తెలంగాణ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

"పుట్టుక నీది... చావు నీది, బతుకంతా దేశానిది" అన్న ప్రజా కవి కాళోజీ మాటలే స్ఫూర్తిగా డిసెంబర్ 7, 2023 న బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి ప్రతిక్షణం తెలంగాణ హితమే పరమార్థంగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, పేదరికం నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది.

రాష్ట్రంలో అధికారం ఇవ్వడంతో పాటు, ఈ రెండున్నరేళ్లలో జరిగిన పలు ఉప ఎన్నికల్లో, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో మా పట్ల మీరు చూపించిన ఆదరణ, అభిమానం మరువలేనిది. ఎవరెన్ని విమర్శలు, కుట్రలు చేసినా ప్రజలు మాకు అండగా నిలవడం ఎనలేని శక్తిని ఇచ్చింది. ప్రజల సంక్షేమం పట్ల, రాష్ట్ర అభివృద్ధి పట్ల మా బాధ్యతను మరింత పెంచింది.

రైతులు, యువత, ఆడబిడ్డల ఆకాంక్షలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద వర్గాల సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధన కోసం పలు విధాన నిర్ణయాలు తీసుకుంటూ, కార్యచరణ చేసుకుంటూ రెండున్నరేళ్లుగా నిరంతరం శ్రమిస్తున్నాం. అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నాం. ఈ రోజు నేను గర్వంగా చెప్పగలను... దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో మనం అమలు చేస్తున్నాం.

అభివృద్ధి, సంక్షేమం ఒక ఎత్తు. ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం మరో ఎత్తు. తెలంగాణ ఆవిర్భావం ఒక ప్రత్యేక ఘట్టం. దశాబ్దాలు ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నది కేవలం సంక్షేమం, అభివృద్ధి కోసం కాదు. ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం ఈ గడ్డపై ప్రతి బిడ్డ పోరాటం చేశారు. పెత్తందారీ తనానికి వ్యతిరేకంగానే పోరాటాలు జరిగాయి. నాటి రాచరికం నుంచి నిన్నటి నియంతృత్వం వరకు తెలంగాణ తిరుగుబాటు చరిత్ర మొత్తం చెబుతున్న సత్యం ఇదే. ఆ చరిత్రకు మనం సాక్షులం. రాచరిక ఆలోచనలు, నియంతృత్వ పోకడలను ఓడించి కొత్త చరిత్రను రాసుకోవడం కోసం మీరు ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు. ఈ రోజు ప్రజల మనోభావాలకు మేం ప్రతినిధులం. సమాజ ఆకాంక్షలకు మేం వారధులం. అందుకే మీరిచ్చిన ఈ అవకాశాన్ని మేం అధికారం.. అని సంభోదించడం లేదు. మమ్మల్ని మేం పాలకులుగా అనుకోవడం లేదు. మీకు సేవకులుగా బాధ్యత నిర్వర్తిస్తున్నాం. ప్రభుత్వం అంటే నలుగురు చేతుల్లో పెత్తనం కాదు... నాలుగు కోట్ల ప్రజల ఉమ్మడి ప్రతినిధి.. అని మేం భావిస్తున్నాం... బాధ్యతగా పని చేస్తున్నాం. అందుకే ఇది కేవలం పరిపాలన చేసే ప్రభుత్వం కాదు... ప్రజాస్వామ్య ఆకాంక్షలను నెరవేర్చే ప్రజా ప్రభుత్వం అని గర్వంగా చెబుతున్నాం.

డిసెంబర్ 7, 2023న ప్రారంభమైన మన ప్రభుత్వం ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడానికి ప్రాధాన్యతనిస్తూ వస్తోంది. రకరకాల అడ్డంకులు అధిగమిస్తూ 30 నెలల్లోనే ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయవంతంగా ముందుకు సాగుతున్నాం.

## రైతు రాజ్యం

సాగు భూమి, వ్యవసాయం, రైతు ఈ మూడు తెలంగాణకు ఊపిరి. వ్యవసాయం – వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు – అనుబంధ రంగాల విషయంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉండాలన్న లక్ష్యంతో, రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తేవాలన్న సంకల్పంతో "తెలంగాణ రైజింగ్ – 2047" విధాన పత్రంలో ప్రాధాన్యత అంశంగా తీసుకున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ కేవలం కాగితాలపై ఉండే అక్షరాలు కాదు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు, ఖమ్మం నుంచి కొడంగల్ వరకు హరిత తెలంగాణను ఆవిష్కరించే ఆలోచన. ఈ లక్ష్య సాధనలో తెలంగాణలోని ప్రతి రైతు, రైతు కూలీలే సారథులు. దీని కోసం ఈ విజన్ డాక్యుమెంట్ లో "రూరల్ అగ్రికల్చర్ రీజనల్ ఎకానమీ" గా అభివర్ణించి, అభివృద్ధి చేసేందుకు రూపొందించిన పత్రం ఇది. రైతులు కేవలం పంటలు పండించడమే కాదు... వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రణాళిక ఉంటుంది. అగ్రికల్చరల్ ఏకో సిస్టమ్ అభివృద్ధి చేసి, రైతులను శ్రీమంతులుగా చేయాలన్న సంకల్ప పత్రం ఇది.

2025-26 అంచనాల ప్రకారం మన ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 236.87 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైంది. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో వరి, మొక్కజొన్న, పత్తి పంటల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. పశు సంపద, మత్స్య రంగాలు గణనీయమైన వృద్ధి సాధించాయి. రైతులు విభిన్న పంటల ఉత్పత్తితో తెలంగాణను సకల పంటల క్షేత్రంగా

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకులు

తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా తెలంగాణ రైతులు కార్యసాధకులు కావాలంటే అప్పులేని పరిస్థితి ఉండాలి. అందుకే రైతుల నెత్తిపై ఉన్న అప్పుల భారాన్ని తగ్గించే ఉద్దేశంతో ఒకే సారి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు రైతుల ఖాతాల్లో వేసి, దాదాపు 25 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేశాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తూనే, విద్యుత్తు పంప్ సెట్లకు సౌరశక్తితో నడిచే పంప్ సెట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాం. తద్వారా అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గ్రిడ్‌కు అందించి, రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా చేస్తున్నాం.

ఈ రెండున్నరేళ్లలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి రూ. 1 లక్షా 56 వేల 496 కోట్లు ఖర్చు చేశాం. రైతు భరోసా పెట్టుబడి సాయం కింద ఇప్పటి వరకు రూ. 27 వేల 529 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో వేశాం. గత ఏడాది వానాకాలం రైతు భరోసా పెట్టుబడి సహాయ పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.8 వేల 744 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేశాం.

ఈ ఏడాది ఇప్పటికే 5 వేల 700 కోట్ల రూపాయల రైతుభరోసా నిధులను నేరుగా రైతు ఖాతాలలో జమచేశాం. ఇది అన్నదాతల పట్ల మా చిత్తశుద్ధికి, వ్యవసాయం పట్ల మా ప్రాధాన్యతకు నిదర్శనం.

## ధాన్యం సేకరణ

రైతులు దళారుల బారిన పడి మోసపోకూడదని, రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లిస్తుంది. ఎంత భారమైనా సరే, చివరి గింజ వరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తోంది. మేం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు రెండున్నరేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 82 వేల 840 కోట్లు ఖర్చు పెట్టినం.

ఈ యాసంగి సీజన్లో రాష్ట్రమంతా 8575 కొనుగోలు కేంద్రాల ద్వారా చురుగ్గా ధాన్యం సేకరణ జరుగుతోంది. ఇప్పటివరకు 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. సుమారు రూ.11 వేల 903 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయిన చోట రైతు నష్టపోకూడదని దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ధాన్యం కొనుగోళ్లలో దేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీపడే పరిస్థితి లేదు. దేశంలో యాసంగి సీజన్‌లో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60 శాతం నమోదైందని చెప్పడానికి గర్విస్తున్నాను.

గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల సాగు భారీగా పెరిగింది. ఈ యాసంగిలో సుమారు 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 4 లక్షల ఎకరాల్లో జొన్న సాగు చేసి తెలంగాణ రైతులు కొత్త చరిత్ర సృష్టించారు. మొక్కజొన్నల కొనుగోళ్లకు సుమారు 4 వేల 275 కోట్లు, జొన్న కొనుగోళ్లకు ఇప్పటి వరకు 1154 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించింది.

## సాగునీటి రంగానికి ప్రాధాన్యత

తెలంగాణ నీటి కోసం దశాబ్దాలు గోస పడింది. పదేళ్ల గత పాలనలో సైతం పరిస్థితులు మారలేదు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాలు తేల్చి, ప్రాజెక్టులు పూర్తి చేసే విషయంలో మన ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది. ఈ విషయంలో ఏ వేదిక పైన ఐనా రాజీ లేకుండా, లౌక్యంతో, రాజకీయ విజ్ఞతతో పని చేస్తాం. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞం కింద చేపట్టిన ప్రాజెక్టులు, 2014-15లో ప్రారంభమైన ప్రాజెక్టులు కొన్ని ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయి. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ చేపట్టి వీటిని పూర్తి చేయాలని ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తోంది. ఇవి పూర్తయితే ఆశించిన మేరకు కొత్త ఆయకట్టుకు నీరందుతుంది. తెలంగాణకు వర ప్రదాయని ప్రాణహిత – చేవేళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నాం. మహారాష్ట్ర ముఖ్యమంత్రికి ఇటీవలే లేఖ రాశాను. వారితో చర్చించి, తుమ్మడిహెట్టి బ్యారేజీ నిర్మించే కార్యాచరణ చేపడుతాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేండ్లకే కుంగిపోయింది. దీనికి మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ప్రజా శ్రేయస్సు, ప్రయోజనాల దృష్ట్యా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టాం.

## తెలంగాణ స్త్రీ శక్తి

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపట్టింది. ఈ రోజు ఆర్థిక సాధికారతలో తెలంగాణ మహిళ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. పొదుపు నుంచి పారిశ్రామికవేత్త వరకు తన శక్తిని చాటి చెబుతోంది. ప్రజా ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహంతో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మన మహిళా సంఘాలు ఇప్పుడు ఆర్థిక శక్తి కేంద్రాలు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్షేత్రాలు. బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి ద్వారా ఈ సంఘాలకు రూ. లక్ష కోట్లు రుణాలుగా ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే 60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. రూ.5 లక్షల రుణప రిమితిని రూ.10 లక్షలకు పెంచాం. ఇందిరమ్మ క్యాంటీన్లు, సౌర విద్యుత్తు ప్లాంట్లు, పెట్రోల్ బంకులను మహిళలు నేడు యజమానులు.

1000 బస్సులకు వాళ్లు ఓనర్లు. ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు వాళ్లు సిద్ధంగా ఉన్నారు. ఇటీవలే రాష్ట్రమంతటా ఒకేరోజున 8 వేల స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, యూనిఫాం కుట్టు కూలీ మహిళా సంఘాలకు అప్పగించాం. శిల్పారామంలో మహిళ సంఘాల ఉత్పత్తుల అమ్మకానికి స్టాళ్లు ఏర్పాటు చేశాం. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామిక రంగంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం ఎంతో దూరంలో లేదు. ఇది ప్రజా ప్రభుత్వ కల.

మన ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీలను అమలుకు శ్రీకారం చుట్టాం. ఆడబిడ్డల ఆశీస్సులతో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం తొలి పథకాన్ని



ఆడబిడ్డల సంక్షేమం నుంచే మొదలు పెట్టింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తున్న మహాలక్ష్మి పథకం విజయపథంలో కొనసాగుతున్నది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడబిడ్డలు దాదాపు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకోగలిగారు. ఇది నాకు ఎంతో సంతృప్తినిచ్చిన పథకం.

మహాలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని 42.90 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నాం. గృహజ్యోతి కింద 53.09 లక్షల పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం.

## రికార్డు వేగంతో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. లీగల్ సమస్యలు, లిటిగేషన్లకు ఆస్కారం లేకుండా కొలువుల భర్తీ చేశాం. ఉద్యోగ నియామక ప్రక్రియలో పారదర్శకతను పునరుద్ధరించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తో పాటు ఇతర నియామక బోర్డులను పూర్తిగా సంస్కరించుకున్నాం. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4తో పాటు మెగా డీఎస్సీ, వైద్యారోగ్య శాఖలో వరుసగా నియామకాలను చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేసి యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాం. ఉద్యోగంలో చేరే ముందు అఖిల భారత సర్వీస్ అధికారులకు శిక్షణను అందించినట్లుగా నియామక పత్రాలు అందుకున్న 562 గ్రూప్-వన్, 782 గ్రూప్-టూ అధికారులకు తొలిసారిగా మన ప్రభుత్వం ఫౌండేషన్ కోర్సు నిర్వహించింది.

ఈ నెలలోనే టిజిపిఎస్‌సి ద్వారా ఇంజనీరింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, టౌన్ అండ్ కంట్రీప్లానింగ్ మరియు విద్యాశాఖలలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. నోటిఫికేషన్‌ల జారీ ప్రక్రియ నిరంతరంగా జరుగుతుంది.

## విద్యారంగం దశ మారింది

విద్య ఒక్కటే పేదరికాన్ని రూపుమాపగలదని నేను విశ్వసిస్తున్నాను. పేదరికం రూపుమాపగలిగితే సమాజంలో కుల, మతాల అంతరాలు తగ్గడానికి ఆస్కారం ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యత విద్యకు ఉంది. అందుకే ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యా శాఖను నా దగ్గరే పెట్టుకుని, తెలంగాణ ప్రభుత్వ విద్యలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. కేంద్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ మంచి స్థానాన్ని పొందింది. ఇది మా కృషి ఫలితం. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల వరకు ప్రతి ప్రయత్నంలో విద్యా వ్యవస్థ బలోపేతం, విద్యార్థులకు నైపుణ్యం, పాఠశాలల్లో అత్యున్నత మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రాష్ట్రంలోని 65 ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా పునర్ వ్యవస్థీకరించాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. ఈ యూనివర్సిటీలో ఇప్పటివరకు 1,190 మంది విద్యార్థులు కోర్సులు పూర్తి చేశారు. వీరిలో 838 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం ఆనందంగా ఉంది. మైక్రోసాఫ్ట్, ఫ్లిప్‌కార్ట్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏఐజీ హాస్పిటల్స్, అపోలో హాస్పిటల్స్ వంటి ప్రముఖ సంస్థల్లో వీరికి అవకాశాలు దక్కాయి.

ఇప్పటికే రాష్ట్రంలోని 1362 ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు అందుబాటులోకి తెచ్చాం. ఈ ఏడాది కొత్తగా 2769 స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేస్తున్నాం. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ శాతం పెరుగుతుంది. ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ పథకాన్ని అమలు చేస్తాం. ప్రస్తుతం పాఠశాలల్లో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరిస్తున్నాం. అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 212 శాతం పెంచింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల అధ్వర్యంలో పాఠశాలల్లో రూ.706 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల పనులు చేపట్టాం. మంచిరేవుల గ్రామంలో యంగ్ ఇండియా పోలీస్

6

# సోనియా గాంధీ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

- రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్
- గాంధీభవన్ వద్ద ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్
- అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించిన జెల్లపల్లి నరేందర్





**రాజేంద్రనగర్, జూన్ 2 (నగరనిజం ప్రతినిధి):** యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ దయవల్లే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎందరో అమాయకుల ప్రాణ త్యాగాలకు చలించి పోయిన సోనియా గాంధీ..... తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని నరేందర్ గుర్తు చేశారు. మంగళవారం నాడుజహైదరాబాద్ లోని ఇందిరా గాంధీ భవన్ వేదికగా రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు రాష్ట్ర అవతరణ వేడుకల్లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ పాల్గొన్నారు. ఈ మేరకు మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ సహా,పలువురు అమరవీరులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్.....అమరవీరుల త్యాగాల ఫలితంగా సోనియాగాంధీ కృషి వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని, ఇందుకు తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి రుణపడి ఉంటారని నరేందర్ పేర్కొన్నారు. మరోవైపు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని నరేందర్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాయికల్ పీఏసీఎస్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**రాయికల్ జూన్ 02 (నగర నిజం)**రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 8 గంటలకు సంఘం అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయం, సహకార రంగాల్లో సాధిస్తున్న పురోగతిని కొనియాడుతూ రైతుల అభ్యున్నతికి సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బేతి మోహన్ రెడ్డి, డైరెక్టర్లు కొల్ల నారాయణ, కుర్మ రాము, కైరం రమణ, బోడ భూమరాజం, సీఈఓ రవికుమార్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా రాష్ట్ర పతాకావిష్కరణ

- వలిగొండ మండల కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**వలిగొండ జూన్2( నగర నిజం )**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వలిగొండ మండల కార్యాలయంలో సోమవారం ఘనంగా రాష్ట్ర పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీ జగన్నాథరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, రాష్ట్ర పురోగతికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి, వలిగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమా నాయక్, సూపరింటెండెంట్ ఎం.డి. నిరంజన్, మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు సిద్ధార్థ, ఎం.డి. సమియుద్దీన్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు. "అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం – వారి ఆశయాల సాధనకు కృషి చేద్దాం" అనే సందేశంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఉద్యమకారులకు రూ.25 వేల పింఛన్, 250 గజాల స్థలం ఇవ్వాలి





- టీయూజేఏసీ
- కొత్త కొత్తూరులో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.. ఉద్యమకారుల డిమాండ్లు

**ఖమ్మం:(నగర నిజం బ్యూరో) జూన్ 2నేలకొండపల్లి:** తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారునికి రూ.25 వేల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం, ఉచిత రైలు పాస్, ఉచిత బస్సు పాస్, తామ్రపత్రం ఇవ్వాలని టీయూజేఏసీ జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కొత్త కొత్తూరు గ్రామంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూజేఏసీ జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులందరికీ జోహార్లుఅర్పించారు."ఉద్యమానికి అనుగుణంగా అనేక మంది పోరాటాలకు వచ్చి, ఉద్యమం కోసం పోరాటం చేసితెలంగాణను సాధించుకోవడం జరిగింది. తెలంగాణ సాధనలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలి. ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ రాష్ట్ర నాయకులు మందడి వేంకటేశ్వరావు, తీగ రాములు, ఉద్యమ మండల నాయకులు గుగులోత్ ఆంజనేయులు, సురేపల్లి జ్ఞానరత్నం, ఉద్యమ నాయకులు కాకుమాని మల్లికార్జునరావు, సూరగని చిన్న యాకయ్య, మేకల వెంకటేశ్వర్లు, కార్లపూడి కోటయ్య, బానోత్ మోహన్, గుగులోత్ నాగేశ్వరావు, చింతల మధనమ్మ పాల్గొన్నారు.

## పైడిమడుగు గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోరుట్ల జూన్ 02 (నగర నిజం)** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ బడుగు భూమేశ్వర్, 8 వ వార్డు సభ్యుడు ఆకువతిని నిరంజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ గీతాలాపనతో పాటు అమరవీరులకు నివాళు లర్పించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

- మండిపడ్డ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్



**హైద్రాబాద్ జూన్ 2 ;**రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్న నెపంతో, దాన్ని నింపుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోందని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్ మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీజేపీ ఉద్యోగుల హెల్త్ కార్డ్‌లకు వ్యతిరేకం కాదని, కానీ దానికి ఒక సరైన ప్రణాళిక ఉండాలని ఆయన పేర్కొన్నారు. కనీసం జీఓ ఆర్డర్ లేకుండా, హెల్త్ కేర్ ట్రస్ట్ గానీ, ఒక సీఈఓను గానీ నియమించకుండా ఈ ప్రక్రియను నడపడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులతో చర్చలు జరిపి, ఎంపానెల్డ్ ఆసుపత్రుల జాబితాను, రోగాల వారీగా ప్యాకేజీల వివరాలను వెంటనే పబ్లిష్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ప్రీమియం తీసుకోకుండా 'ఆయుష్మాన్ భారత్' ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్యం అందిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజల జేబులు గుల్ల చేస్తోందని విమర్శించారు. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఇద్దరి దగ్గరా కట్ చేస్తూ, ఏడాదికి రూ. 40,000 వరకు లాక్కోవడం వల్ల ఇది ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంటే కాస్ట్‌లీగా మారిందన్నారు. 25 ఏళ్లు పైబడిన పిల్లలకు ఇది వర్తిస్తుందా? ప్రీమియం లిమిట్ ఎంత? అనే విషయాలపై స్పష్టత లేదని, కేవలం 36% మంది మాత్రమే ఆన్‌లైన్ నమోదు చేసుకున్నా, మిగతా అందరి జీతాల్లో కోత విధించడం దారుణమని ప్రభా గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల నేడు ఉద్యోగ సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని గుర్తుచేశారు. ఒకపక్క రైతులను, మరోపక్క ఉద్యోగులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మేల్కొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ప్రభా గౌడ్ హెచ్చరించారు.

# కేసీఆర్ ఆమరణ దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది





- గులాబీ నేత కొనమొల్ల శ్రీనివాస్
- శంషాబాద్ లోని 119 డివిజన్ పరిధిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- గులాబీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపిన కొనమొల్ల శ్రీనివాస్

**రాజేంద్రనగర్, జూన్ 2 (నగరనిజం ప్రతినిధి):** కేసీఆర్ కృషి, ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేశారని ప్రశంసించిన శ్రీనివాస్.. ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ 119 డివిజన్ లో పలుచోట్ల నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో గులాబీ జెండాను ఎగరేసిన కొనమొల్ల శ్రీనివాస్..... పార్టీ శ్రేణులతో పాటు శంషాబాద్ కొత్వాల్ గూడ 119 డివిజన్ ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చడానికి కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అమరవీరుల త్యాగాలకు చలించిపోయిన కేసీఆర్.... చివరికి తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం వల్లనే కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని కొనమొల్ల శ్రీనివాస్ గుర్తు చేశారు. తెలంగాణ వచ్చుడో.... కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం వల్లనే కేంద్రం మెడలు వంచినట్లు అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడిగా ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు చిన్న గండు రాజేందర్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, రాచమల్ల జయసింహ, మడుపతి పరమేశ్వరి నరేందర్,దీపా మల్లేష్ ముదిరాజ్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, చిలకమర్రి పనుందాములు, వెంకట్ రెడ్డి, రాచమల్ల రమేష్, రాథోడ్, గుంటి చరణ్, మురళి గౌడ్, సత్తయ్య యాదవ్, సాగర్, కార్తీక్, పెట్రోల్ సాయి, దర్శన్, విజయ్ గౌడ్, పోతుగంటి జగ్గయ్య, రాజు గౌడ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**వికారాబాద్ జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలను తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది . కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ గా చేసినటువంటి ప్రొఫెసర్ లిల్లీ మేరీకి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవటం జరిగింది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం




**రాయికల్ జూన్ 02 (నగర నిజం)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం లోబాలురు, బాలికలు, ఉర్దూ మీడియం, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు పొన్నం రమేష్ చెరుకు మహేశ్వర శర్మ లక్కాడి రాజారెడ్డి పుర్రె శ్రీనివాస్, రవీందర్ వేల్పుల గంగారాజం పుర్రె రమేష్ మచ్చ స్వరూప తదితరులు పాల్గొన్నారు తెలంగాణ ఆవిర్భావం చరిత్ర ను గుర్తు చేసుకున్నారు.ఉద్యమకాలంనాటి అనుభవాలను పంచుకున్నారు.

## ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తాం

- **ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ లో జాతీయ జెండా**


**ఆవిష్కరించిన కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి**





**మహేశ్వరం జూన్ 02 ,(నగరనిజం)** :ఫ్యూచర్ సిటీ పరిధిలోని ప్రజలకు సమర్థవంతమైన సేవలను అందిస్తామని ఫ్యూచర్ సిటీ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి పేర్కొన్నారు.మహేశ్వరం మండలం తుక్కుగూడ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి జాతీయ జెండాను లాంఛనంగా ఆవిష్కరించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా అధికారులందరికీ, పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతర ణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి సీనియర్ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు శివసేన పార్టీ ఘన నివాళ్ళు



**హైద్రాబాద్ జూన్ 2 :**12 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గాతెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల స్థూపం దగ్గర శివసేన ఉద్ధవ్ ఠాక్రే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఏ సుదర్శన్ నేతృత్వం లో పార్టీ శ్రేణులు ఘనంగా నివాళు లర్పించారు.తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూమన తెలంగాణ అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగాలని కోరుకుంతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ వినయ్ భాస్కర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ నీటి పరిరక్షణ ప్రయత్నాలను వేగవంతం చేస్తున్న" సే ట్రీస్

- **50కి పైగా చెరువుల పునరుద్ధరణ**
- **5 బిలియన్ లీటర్ల పునరుజ్జీవనం**



**హైద్రాబాద్ జూన్ 2:** భారతదేశంలో వేసవి ప్రారంభం మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు, దేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో పెరుగుతున్న నీటి కొరత సమస్యను దృష్టిలో ఉంచుకుని, సేట్రీస్ ఎన్విరాన్‌మెంటల్ ట్రస్ట్ (SayTrees Environmental Trust) చెరువుల పునరుద్ధరణ మరియు సాంప్రదాయ నీటి వ్యవస్థల పునరుజ్జీవనంపై పని చేస్తూ భారతదేశం అంతటా తన నీటి పరిరక్షణ కార్యక్రమాలను తీవ్రతరం చేసింది.దేశంలోని అనేక ప్రాంతాలలో భూగర్భ జలాలు క్షీణించడం మరియు అసాధారణ వర్షపాత విధానాలు వంటి సంక్షోభాలను ఎదుర్కొంటున్న తరుణంలో, సహజ నీటి వనరులను పునరుద్ధరించడానికి ,తదుపరి విపత్తుల నుండి భవిష్యత్తును రక్షించడానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరంగా అనిపిస్తోంది.సే ట్రీస్ ఇప్పటివరకు భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో 50 కి పైగా చెరువులు మరియు జలాశయాలను పునరుద్ధరించింది, అలాగే 30 కి పైగా సాంప్రదాయ బావులను పునరుజ్జీవింపజేసింది. దీని ద్వారా 5 బిలియన్ లీటర్లకు పైగా నీటి నిల్వ సామర్థ్యాన్ని చేకూర్చింది. ఇటువంటి కార్యక్రమాలు మెరుగైన భూగర్భ జలాల రీఛార్జ్‌తో పాటు పట్టణ ప్రాంతాల్లో వరదలను నివారించడానికి సహాయపడతాయి.తన దీర్ఘకాలిక పర్యావరణ దార్శనికతలో భాగంగా, సే ట్రీస్ 2030 నాటికి 50 బిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2035 నాటికి భారతదేశం అంతటా 300 చెరువులను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘకాలిక భూగర్భ జలాల రీఛార్జ్ మరియు వాతావరణ స్థితిస్థాపకతపై నిరంతర దృష్టితో, దేశంలోని మరిన్ని పట్టణ మరియు గ్రామీణ పర్యావరణ వ్యవస్థలలో తన నీటి పునరుద్ధరణ కార్యక్రమాలను విస్తరించడానికి కూడా ఈ సంస్థ యోచిస్తోంది.తెలంగాణలో, సే ట్రీస్ హైదరాబాద్ చుట్టుపక్కల పలు చెరువుల పునరుద్ధరణ ప్రాజెక్టులను చేపట్టింది, ఇందులో కొత్తూరులోని గోదుమకుంట చెరువు , సాయి రెడ్డి చెరువుల పునరుద్ధరణ ఉన్నాయి. ఈ కార్యక్రమాలు నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుజ్జీవింపజేయడానికి, భూగర్భ జలాల రీఛార్జ్‌ను మెరుగుపరచడానికి, జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో వాతావరణ స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి సహాయపడ్డాయి. ఈ సంస్థ బోధికుంట చెరువు మరియు తుంగకుంట చెరువు వంటి చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలపై కూడా పని చేస్తోంది, ఇది పట్టణ మరియు పరిసర ప్రాంతాల నీటి పర్యావరణ వ్యవస్థల పునరుజ్జీవనానికి దోహదం చేస్తుంది. అదనంగా, సేట్రీస్ బహిరంగ బావుల పునరుద్ధరణ ద్వారా సాంప్రదాయ నీటి పరిరక్షణ ప్రయత్నాలకు మద్దతునివ్వడం కొనసాగిస్తోంది, ఇది స్థానిక నీటి భద్రత మరియు భూగర్భ జలాల రీఛార్జ్‌ను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.ఆంధ్రప్రదేశ్‌లోని కరవు పీడిత ప్రాంతమైన అనంతపురంలో, సేట్రీస్ సహాయంతో నేల తేమ శాతాన్ని మెరుగుపరచడానికి మరియు వాతావరణ మార్పుల ప్రభావాలకు వ్యతిరేకంగా రైతులలో స్థితిస్థాపకతను పెంచడానికి నీటి పరిరక్షణ మరియు ఆగ్రోఫారెస్ట్రీ (వ్యవసాయ అటవీ) కార్యక్రమాలను చేపట్టారు.కర్ణాటక, తెలంగాణ మరియు తమిళనాడులలో, చెరువుల పునరుజ్జీవనం, బావుల పునరుద్ధరణ మరియు మొత్తం నీటి పర్యావరణ వ్యవస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో పునరుద్ధరణ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.
ఇటువంటి నీటి పునరుద్ధరణ కార్యకలాపాలలో పూడిక తీయడం, గట్లు (కట్టలు) నిర్మించడం, నీటి వనరుల ఇన్లెట్ మరియు అవుట్‌లెట్లను మెరుగుపరచడం మరియు మొత్తం పర్యావరణ పునరుద్ధరణ వంటివి ఉంటాయి.ఈ కార్యక్రమం గురించి సేట్రీస్ వ్యవస్థాపకుడు మరియు ట్రస్టీ అయిన కపిల్ శర్మ మాట్లాడుతూ,"ప్రతి వేసవిలోనూ మనం తక్కువగా అంచనా వేసే నీటి వ్యవస్థలపై మనకున్న ఆధారపడటాన్ని ఇది గుర్తు చేస్తుంది. చెరువులు మరియు బావుల వంటి నీటి వ్యవస్థల పునరుద్ధరణ అనేది కేవలం పర్యావరణ పరిరక్షణ కోసం మాత్రమే కాదు, రాబోయే సంవత్సరాల్లో నీటి సరఫరాను నిర్ధారించే ఒక సాధనం" అని అన్నారు.సేట్రీస్ వ్యవస్థాపకుడు, ట్రస్టీ మరియు సీఈఓ అయిన లెఫ్టినెంట్ కమాండర్ దేవకాంత్ పయాసి (రిటైర్డ్.) మాట్లాడుతూ:"నీటి విషయంలో భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి స్పష్టమైన, స్కేలబుల్ (విస్తరించదగిన) విధానాలు అవసరం. మేము ఉన్న నీటి వనరులను పునరుజ్జీవింపజేయడానికి కృషి చేస్తున్నాము, ఇది స్థానిక స్థాయిలో భూగర్భ జలాల మట్టాలను రీఛార్జ్ చేయడానికి మరియు నీటి కొరత యొక్క ఒత్తిడిని తగ్గించడానికి మాకు సహాయపడుతుంది. ఇవి దేశవ్యాప్తంగా అవలంబించగల విధానాలు." అని చెప్పారు.ఈ ప్రాజెక్టుల స్థిరమైన అమలు కోసం సేట్రీస్ స్థానిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలు మరియు వ్యాపార భాగస్వాములతో కలిసి పని చేస్తుంది. పునరుద్ధరించబడిన నీటి వనరులను నిర్వహించడంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్) అత్యంత కీలకమైనదని నిరూపితమైంది.వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న ముప్పుల దృష్ట్యా, భారతదేశం ఎదుర్కొంటున్న నీటి సంక్షోభాన్ని, ముఖ్యంగా వేసవి కాలంలో పరిష్కరించడానికి అత్యంత సమర్థవంతమైన చర్యలలో ఒకటిగా భావిస్తూ, నీటి వనరుల పునరుద్ధరణ కార్యక్రమాలను అమలు చేయడం పట్ల సేట్రీస్ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

### సే ట్రీస్ ఎన్విరాన్‌మెంటల్ ట్రస్ట్ గురించి..

సేట్రీస్ ఎన్విరాన్‌మెంటల్ ట్రస్ట్ అనేది భారతదేశం అంతటా ఆగ్రోఫారెస్ట్రీ (వ్యవసాయ అటవీ), నీటి పరిరక్షణ మరియు పట్టణ అటవీ పెంపకంపై పనిచేస్తున్న ఒక సామాజిక ఆధారిత పర్యావరణ సంస్థ. 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడం, 20,000ం కంటే ఎక్కువ మంది రైతులను భాగస్వామ్యం చేయడం మరియు 50 కి పైగా నీటి వనరులను పునరుద్ధరించడంతో, ఈ సంస్థ పర్యావరణ వ్యవస్థలను పునరుత్పత్తి చేసే మరియు జీవనోపాధికి తోడ్పడే సైన్స్ ఆధారిత, దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెడుతుంది.





## ఫ్యూచర్ సిటీ , ఫ్యాబ్సిటీ ,పరిధిలో నాణ్యమైన విద్యుత్

- **రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్**





**మహేశ్వరం జూన్ 02 (నగరనిజం)** :నూతన ట్రాన్స్ఫార్మర్లతో నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజనీర్ పాండియా నాయక్ పేర్కొన్నారు. ఫ్యాబ్సిటీ 33 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో 12.5, ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫుర్ అలాగే ఫ్యూచర్ సిటీలోని మీర్ఖాన్పేట్ లో 33 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో 8 యంవిఏ పవర్ ట్రాన్స్ఫుర్లను నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్రాన్స్ఫార్మర్లకు దాదాపు మూడు కోట్ల రూపాయలు ఖర్చయిందని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ల వల్ల పరిశ్రమలకు నిరంతరమైన నాణ్యమైన విద్యుత్ అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎస్ఈ రామ్ మోహన్, డీఈలు గోపాలకృష్ణ భాస్కర్, ఏడిఈ లు రామలింగారెడ్డి, స్వాతి, మహేశ్వరం ఏఈ చక్రపాణి, కందుకూరు ఏఈ వేణుగోపాల్ రెడ్డి రవితేజ, నరసింహారావులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**మేడిపల్లి :జూన్ 2(నగర నిజం ):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2026 జూన్ 2వ తేదీన బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ గారు,మాజీ మేయర్లు అమర్ సింగ్, అజయ్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షులు, ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ యువ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అందరూ కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర ప్రగతికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో ఊటుపల్లి సదరన్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు చెక్





- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- 7 లక్షల జీహెచ్ఎంసీ సాధారణ నిధులతో డ్రైనేజీ నిర్మాణం పనులు
- ఊటుపల్లి సదరన్ కాలనీలో మొదలైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు
- నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన కాలనీ నేతలు
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక కాంగ్రెస్ నేతలు

రాజేంద్రనగర్, జూన్ 2 (నగరనిజం ప్రతినిధి) రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఊటుపల్లి సదరన్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యింది. డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయించినందుకు గాను పార్టీకి చెందిన స్థానిక నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు నిధులతో తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు మంగళవారం నాడు శ్రీకారం చుట్టారు. గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ ఊటుపల్లి పరిధిలోని సదరన్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో ప్రజలు డ్రైనేజీ సమస్యతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ నీరంతా కాలనీ రోడ్లపై పారుతూ ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఊటుపల్లి సదరన్ కాలనీకి చెందిన స్థానిక కాంగ్రెస్ నేతలు కొమ్మూరి మనోహర్ గౌడ్, గడ్డం మీది కృష్ణకుమార్, సాయన్న, జి.యాదయ్య, కే. అశోక్, సుధాకర్, ఎస్. రమేష్, బి.రమేష్, మహేష్, నవీన్ కుమార్, మల్లేష్, మణికంఠ, నరేష్ తదితర కాలనీవాసులు నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఊటుపల్లి సదరన్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను వారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్కు మొరపెట్టుకున్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి ఊటుపల్లి సదరన్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 7 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో నిధులు మంజూరు కావడంతో మంగళవారం నాడు కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు మొదలయ్యాయి. దీంతో స్థానిక కాంగ్రెస్ నేతలు కొమ్మూరి మనోహర్ గౌడ్, గడ్డం మీది కృష్ణకుమార్, సాయన్న, జి.యాదయ్య, కే. అశోక్, సుధాకర్, ఎస్. రమేష్, బి.రమేష్, మహేష్, నవీన్ కుమార్, మల్లేష్, మణికంఠ, నరేష్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు చెప్పారు. తమ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు దూడల వెంకటేష్ గౌడ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.


## సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపి మృతి పట్ల డబ్ల్యూజేఐ దిగ్భ్రాంతి



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో )జూన్ 2:**ఖమ్మం: సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కూరకుల గోపీ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కమిటి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, నాగరాజు దేవర, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, మోదెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, కె. ప్రసాద రావు, పోటు శ్రీనివాస్, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోపి మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఆయన మరణం మీడియా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు


- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్ఐ సంతోష్



**ఖమ్మం:( నగర నిజం బ్యూరో ) జూన్ 2, నేలకొండపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో ఎస్ఐ పి.సంతోష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ సిబ్బంది నివాళులర్పించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల ఆశయాలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎస్ఐ సంతోష్ పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో ఏఎస్ఐలు కోటేశ్వరరావు, లతీఫ్ షరీఫ్, హెడ్ కానిస్టేబుళ్లు ఖాసీం, హనుమంతరావు, పోలీస్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, శ్రీనివాసు, హరి, రాము, సైదులు, నాగరాజు, రాజేష్, రమాదేవి, హోంగార్డులు బచ్చలకూరి శ్రీనివాసరావు, అక్కిరాల శ్రీనివాసరావుపాల్గొన్నారు.ఈకార్యక్రమం అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి



**కందుకూరు .జూన్ 01 (నగరనిజం)** :నేడు (బుధవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి దెబ్బడగూడ లెవెన్ కె.వి, అలాగే మకాన్ 24 గంటల ఫీడర్ పరిధిలలో చెట్ల కొమ్మల తొలగించడం కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అలాగే మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ

**సాధ్యం: జగన్‌రెడ్డి**

మేడ్చల్, జూన్ 2 (నగరం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు దశాబ్దాల పాటు సాగించిన పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం



ఆవిర్భవించిందన్నారు. పరాయి పాలన నుంచి విముక్తి పొంది స్వయం పాలనను సాధించుకున్న చారిత్రాత్మక రోజుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ మలి ఉద్యమాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థవంతంగా ముందుకు నడిపించడంతో ప్రత్యేక రాష్ట్ర సాధన సాధ్యపడిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణను దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఉన్నత స్థానంలో నిలిపేందుకు విశేష కృషి జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి, ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నరేందర్ చారి, మాజీ వార్డు సభ్యుడు సుదర్శన్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో దేశభక్తి, తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే పలు కార్యక్రమాలు నిర్వహించారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్న సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన వేడుకలు దేశభక్తి, రాష్ట్రాభిమానంతో కళకళలాడాయి. బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మంగళవారం ఉదయం బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తొలుత ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగరవేసి, పోలీస్ సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాల ఆలపనతో పోలీస్ స్టేషన్ పరిసరాలు దేశభక్తి భావాలతో మార్మోగిపోయాయి.ఈ వేడుకల్లో బాలానగర్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింహా రాజు, డీఐ సక్రమ్తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం క్రమశిక్షణతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భం గా ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన వెనుక ఎన్నో ఉద్యమాలు, అనేక మంది అమరవీరుల త్యాగాలు ఉన్నాయని గుర్తుచేశారు. “ఎంతో మంది ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటం, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. వారి త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమే” అని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారారని తెలిపారు.

# ధరణి మాత జన్మదినం నాడు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన శివ సాయి దత్తు









- 100 మంది జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన ధరణి మాత తనయుడు శివ సాయి దత్తు, కోడలు స్వాతి దత్తు
- యూనివర్సల్ హై స్కూల్ లో నిరుపేద విద్యార్థికి చదువు కోసం 5 వేల ఆర్థిక సాయం అందజేత

**రాజేంద్రనగర్, జూన్ 2 (నగరనిజం ప్రతినిధి):** ఇటీవల అనారోగ్యంతో శివైక్యం చెందిన శ్రీ ధరణి మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె తనయుడు, శ్రీ ధర్మగిరి సాయిబాబా సేవా ట్రస్ట్ ట్రస్టీ శివ సాయి దత్తు బప్పనాడు, కోడలు స్వాతి దత్తు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. జీహెచ్ఎంసీ శంషాబాద్ సర్కిల్లో పనిచేసే పారిశుద్ధ్య సిబ్బందికి కొత్త దుస్తులు పంపిణీ చేయడంతో పాటు... ఓ నిరుపేద విద్యార్థికి చదువు కోసం ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు శివ సాయి దత్తు, స్వాతి దత్తు. వివరాల్లోకి వెళితే..... గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయ నిర్మాత దివంగత శ్రీ ధరణి మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు ఆమె తనయుడు, ధర్మగిరి సాయిబాబా ఆలయ ట్రస్టీలు శివ సాయి దత్తు బప్పనాడు, కోడలు స్వాతి దత్తు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. తల్లి జన్మది నాన్ని పురస్కరించుకొని శంషాబాద్ లో పనిచేస్తున్న దాదాపు 100 మంది జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది కి కొత్త దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా కార్మికులతో పాటు నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

### నిరుపేద విద్యార్థికి 5000 ఆర్థిక సాయం అందజేత

తల తల్లి దివంగత శ్రీ ధరణి మాత జన్మదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ లోని యూనివర్సల్ హై స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థిని సౌమ్య కు చదువు కోసం 5 వేల ఆర్థిక సాయం అందజేశారు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు. తల్లి ధరణి మాత జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అందరి చేత ప్రశంసలు అందుకున్నారు ఆమె తనయుడు శివ సాయి దత్తు, కోడలు స్వాతి దత్తు. మరోవైపు తల్లి జన్మదినం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు కొత్త దుస్తులు పంపిణీ చేయడం, నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసి అన్నదానం చేయడం ఆనందంగా ఉందని శివ సాయి దత్తు, స్వాతి దత్తు ప్రకటించారు. దివంగత తన తల్లి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు శివ సాయి దత్తు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ధర్మగిరి సాయిబాబా సేవా ట్రస్ట్ కమిటీ ట్రస్టీ స్వాతి దత్తు, యూనివర్సల్ హై స్కూల్ ప్రిన్సిపల్ నాగవేణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ఎల్లంపేట మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మేడ్చల్, జూన్ 2 (నగరం నిజం):** ఎల్లంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశభక్తి, తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడిన ఆమె, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ వార్డు సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలు ఆలపించగా, పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. చివరగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

## బాలానగర్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింహా రాజుకు ప్రతిష్టాత్మక తెలంగాణ పోలీస్ సేవా పతకం



**కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేళ పోలీస్ శాఖలో గర్వకారణమైన ఘట్టం చోటుచేసుకుంది. విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ, అంకితభావం, నిబద్ధతతో సేవలందించిన పోలీస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక సేవా పతకాలతో సత్కరించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన 631 మంది పోలీస్ సిబ్బందిని ఈ అవార్డులకు ఎంపిక చేయగా, అందులో బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింహా రాజుకు ప్రతిష్టాత్మక "తెలంగాణ పోలీస్ సేవా పతకం" లభించడం విశేషంగా నిలిచింది. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో నిస్వార్థ సేవలు అందిస్తూ, అనేక క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ విధి నిర్వహణలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీఐ నర్సింహా రాజు ఈ గౌరవానికి ఎంపిక కావడం బాలానగర్ డివిజన్‌కు గర్వకారణంగా మారింది. వివిధ విభాగాల్లో ఆయన కనబరిచిన ధైర్యసాహసాలు, క్రమశిక్షణ, ప్రజల పట్ల బాధ్యతాయుత వైఖరి ఈ పురస్కారానికి కారణమయ్యాయని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ టి. నర్సింహా రాజు మాట్లాడుతూ... ప్రభుత్వం అందించిన ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. పోలీస్ విధుల్లో అంకితభావంతో పనిచేసే ప్రతి సిబ్బందికి ఇలాంటి పురస్కారాలు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ అవార్డు తన వ్యక్తిగత విజయమే కాకుండా, తనతో కలిసి పనిచేసిన తోటి సిబ్బంది, ఉన్నతాధికారుల సహకార ఫలితమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన అధికారులకు, సహచరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ సేవా పతకాలను అధికారికంగా అందజేయనున్నట్లు సమాచారం. పోలీస్ శాఖలో సేవలందిచారు అని నరసింహారాజును అభినందించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి





- **రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది**
- **పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం జూన్ 02 (నగరనిజం) :** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పోటీపడి నడిపించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కుతుందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలోని పిఎస్ఐ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహతో కలిసి హాజరయ్యారు. సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి పార్టీ శ్రేణులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి కోట్లాది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్లపాటు సమర్థవంతమైన పాలనను అందించి రాష్ట్రాన్ని దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన చేర్చారని ఆమె కొనియాడారు. వ్యవసాయం సాగునీరు విద్యుత్ సంక్షేమం మౌలిక సదుపాయాలు పారిశ్రామిక అభివృద్ధి వంటీ అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా తీర్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నేడు సాధించిన ప్రగతి ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలు ఆయన దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని త్వరలో ప్రారంభమయ్యె బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి మహేశ్వరం నియోజకవర్గం నుండి పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ గులాబీ జెండాను విజయపతంలో నడిపించాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన ఈ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పిఎస్ఎస్ చైర్మన్ మంచి పాండు యాదవ్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఉపసర్పంచ్ జోరల రమేష్, మహేశ్వరం పట్టణ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటికల మహేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, ఆదిల్ అలీ, తదితరులు పాల్గొన్నారు

## విద్రోహ శక్తుల నుండి మన తెలంగాణను కాపాడుకుందాం

- **జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అద్భుతమైన రోజు అన్న కేటీఆర్**



తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల తరబడి సాగిన వివక్ష, అవమానాలు, అణచివేతకు ముగింపు పలికిన జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన రోజని ఆయన అభివర్ణించారు. అమరవీరుల త్యాగాలు, ఉమ్మడి ఆత్మగౌరవ పోరాటం వల్లే తెలంగాణ ప్రజలు విముక్తి సాధించారని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉద్యమ కాలంలో వినిపించిన "తెలంగాణ వచ్చుడా... కేసీఆర్ సచ్చుడా" అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ.. 60 ఏళ్ల సుదీర్ఘ కలని నిజం చేయడంలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు పోషించిన కీలక పాత్రను కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ స్వరాష్ట్ర ఉద్యమంలో కానీ, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కానీ, కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేసిందని స్పష్టం చేశారు. నేటికీ తమ పార్టీ ప్రజల గొంతుకగా నిలుస్తూ... తెలంగాణ అస్తిత్వానికి, ప్రగతికి ఒక రక్షణ కవచంలా నిలబడిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన సాగుతున్న తరుణంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు ఒక ప్రత్యక్ష పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజల సేవ కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త పునరంకితం కావాలని కోరారు. తెలంగాణను దెబ్బతీయాలని చూస్తున్న విద్రోహ, వ్యతిరేక శక్తుల నుండి మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఈ ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా మనమంతా మళ్లీ ఒకసారి ప్రతిజ్ఞ చేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులర్పించారు.

## జాతీయ స్థాయిలో ఆకాశ్ విద్యార్థుల ఘన విజయం

- **తెలంగాణలో నాలుగో ర్యాంకుతో మెరిసిన మోహిత్ శేఖర్ శుక్లా**



**కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి):** దేశంలోని ప్రముఖ విద్యా సంస్థలలో ఒకటైన ఆకాశ్ విద్యాసేవల సంస్థ నిర్వహించిన ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో మొదటి వంద ర్యాంకుల్లో మొత్తం తొమ్మిది స్థానాలను సాధించి సంస్థ మరోసారి తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది. తెలంగాణకు చెందిన విద్యార్థి మోహిత్ శేఖర్ శుక్లా 319 మార్కులతో దేశవ్యాప్తంగా నాలుగో ర్యాంకు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా నాలుగో, పదిహేడో, ముప్పై ఐదో, నలభై రెండో, యాభై రెండో, యాభై తొమ్మిదో, అరవై మూడో, ఎనభై ఆరో, తొంభై నాలుగో ర్యాంకులను విద్యార్థులు సాధించారు. ఈ ఫలితాలు సంస్థలో అందిస్తున్న నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణకు నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణకు చెందిన విద్యార్థులు కూడా విశేష ప్రతిభ కనబరిచారు. రాష్ట్రం నుంచి ఇద్దరు విద్యార్థులు మొదటి వందలో, ముగ్గురు మొదటి రెండువందల్లో, ఎనిమిది మంది మొదటి వెయ్యి ర్యాంకుల్లో స్థానం సంపాదించారు. ముఖ్యంగా జయంత్ శేఖర్ 276 మార్కులతో తొంభై నాలుగో ర్యాంకు, హంజాలా అబెదీన్ 274 మార్కులతో 105వ ర్యాంకు సాధించారు. ఇతర ప్రతిభావంతులలో శివ తేజంష 241 మార్కులతో 374వ ర్యాంకు, ఆలమూరి చైతన్య 225 మార్కులతో 634వ ర్యాంకు, రిషిత్ కైతం 223 మార్కులతో 676వ ర్యాంకు, దీపక్ నికేతన్ కార్తీక్ 218 మార్కులతో 799వ ర్యాంకు, అభిజీత్ రెడ్డి 217 మార్కులతో 844వ ర్యాంకు సాధించి సంస్థకు గౌరవం తీసుకొచ్చారు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల వంటి అత్యంత పోటీ పరీక్షలకు అవసరమైన భావనాత్మక అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించాలి.

# సమిష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి





- **శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ**
- **శంషాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
- **శంషాబాద్ జోనల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమీషనర్ చంద్రకళ**

రాజేంద్రనగర్, జూన్ 2 (నగరనిజం ప్రతినిధి)సమిష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ అభిప్రాయపడ్డారు. సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ జోనల్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నాడు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జోనల్ కమీషనర్ చంద్రకళ డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ మేరకు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జోనల్ కమీషనర్ చంద్రకళ, డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు.... తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని వారు గుర్తుచేశారు. సమిష్టి కృషితోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కమీషనర్ చంద్రకళ, డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వారు శంషాబాద్ జోనల్ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి తో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణంకు ఉత్తమ పోలీసు సేవా పథకం





- **ఏసీపీ నాగభూషణం ను అభినందించిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జన్నార్**

**రాజేంద్రనగర్, జూన్ 2 (నగరనిజం ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం కు ఉత్తమ పోలీసు సేవా పథకం లభించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం ఈ మేరకు నాగభూషణం కు ఉత్తమ పోలీసు సేవా పథకానికి ఎంపిక చేసింది. మరోవైపు ఉత్తమ పోలీసు సేవా పథకానికి ఎంపికైన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం ను హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ వీసీ. సజ్జన్నార్ తో పాటు పలువురు పోలీసు ఉన్నత అధికారులు అభినందించారు. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో నాగభూషణం గత కొంత కాలంగా ఏసీపీగా పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో నిబద్దతతో ముందుకు సాగుతున్న నాగభూషణం ను తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ పోలీసు సేవా పథకానికి ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నాగభూషణంకు ఉత్తమ పోలీసు సేవా పథకానికి ఎంపిక చేసింది. దీంతో ఉత్తమ పోలీసు సేవా పథకానికి ఎంపికైన నాగభూషణం ను హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జన్నార్ తో పాటు పలువురు పోలీసు ఉన్నత అధికారులు అభినందనలతో ముంచెత్తారు.

నగరనిజం

















మెయిన్ పేజీ తరువాయి

రెసిడెన్షియల్ స్కూల్ స్థాపించాం.

## పేదల సొంత ఇంటికల

నేను గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చాను. పేదల మధ్య పెరిగాను. వారి జీవన స్థితి గతులు చూస్తూ ఎదిగాను. సొంతిల్లు అన్నది వారి జీవిత కాలపు కల. అది వారి ఆత్మగౌరవం. కిరాయి ఇళ్లలో ఉండి, ఇంట్లో ఎవరైనా చనిపోతే ఇంటి యజమాని ఒప్పుకోక పోవడంతో, భౌతిక కాయాన్ని ఆఖరి చూపు కోసం ఇంటికి కూడా తీసుకురాలేక వాళ్లు పడే బాధ వర్ణనాతీతం.

ఆ దుస్థితి నుంచి వాళ్లను బయటకు తేవాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టాం. ఇది నా ఇల్లు అని పేదవాడు ధైర్యంగా, ఆత్మగౌరవంగా బతికే పరిస్థితి తెస్తున్నాం. అందుకే మొదటి ఏడాదే రూ.22 వేల 500 కోట్లు కేటాయించి, 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ పథకం ప్రారంభించుకున్నాం. కేవలం 13 నెలల కాలంలోనే రాష్ట్రంలో లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయింది. సెప్టెంబర్ 17వ తేదీ ప్రజా పాలన దినోత్సవం నాటికి మిగతా రెండు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం. దేశానికే ఇది ఆదర్శవంతమైన నమూనాగా నిలిచిందని చెప్పటానికి సంతోషంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరానికి క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లు, రాష్టంలోని ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షల ఇండ్లు. మొత్తం 3.50 లక్షల ఇళ్ల మంజూరు చేశాం. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం, స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరై... ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇండ్లను కూడా రెండో విడతలో పూర్తి చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర అవతరణ దినోత్సవ కానుకగా నిన్న ఆసిఫాబాద్ జిల్లా, కెరమెరి మండలం, కొఠారి గ్రామంలో మలి విడత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది రాయి వేశాం.

## పేదలందరికీ సన్నబియ్యం బువ్వ

పేదవాడికి సొంతిల్లు ఆత్మగౌరవం ఐతే, రేషన్ కార్డు ఆహార భద్రత. ఏళ్లకేళ్లుగా ఎదురుచూస్తున్న కుటుంబాల ఆకాంక్షను మా ప్రభుత్వం నెరవేర్చింది. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల 12 వేల కొత్త కార్డులను జారీ చేశాం. ప్రస్తుత రేషన్ కార్డుల్లో 19 లక్షల 44 వేల కొత్త సభ్యుల పేర్లను చేర్చాం. తద్వారా రాష్టంలో 3 కోట్ల 38 వేల మంది ఈరోజు సన్న బియ్యం భోజనం చేయగలుగే పరిస్థితి కల్పించాం.

## ఆదర్శవంతమైన చట్టాలు...

ఈ ఆధునిక యుగంలో కొన్ని సామాజిక రుగ్మతలు సమాజాన్ని వేధిస్తుండటం నాకు ఆవేదన కలిగిస్తోంది. ముఖ్యంగా వృద్ధుల సంరక్షణ విషయంలో కొన్ని సంఘటనలు నన్ను కలచి వేశాయి. పిల్లలు కన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు స్వీకరించకుండా, వారిని వృద్ధాశ్రమాలలో చేర్పించి చేతులు దులుపుకుంటున్న తీరు తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఈ విషయంలో ఏదో ఒకటి చేయాలన్న సంఘర్షణ నుంచి వచ్చిన ఆలోచనతో ఒక పటిష్ఠమైన, వృద్ధుల సామాజిక భద్రతకు భరోసా ఇచ్చే చట్టాన్ని రూపొందించాం. తల్లిదండ్రుల పోషణ జవాబుదారీతనం, పర్యవేక్షణకు చట్టం తెచ్చి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులను ఇందులో చేర్చాం.

## గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు

మన రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారు. ఎండనక, వాననక, పగలనక, రాత్రనకా 24 గంటలూ నిరంతరం సేవలందిస్తున్నారు. వారి ఉద్యోగాలకు, జీవితాలకు ఇన్నాళ్ళూ భద్రత లేదు. వారి ఉద్యోగ భద్రత కోసం ప్రజా ప్రభుత్వం మనసు పెట్టి ఆలోచన చేసి, ఒక చట్టం చేశాం. ఇందులో రాహుల్ గాంధీ గారి చొరవకు నేను అభినందనలు తెలుపుతున్నాను. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం మన ప్రభుత్వం చేసిన చట్టం ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 73 రకాల ఉపాధిరంగాలకు చెందిన కార్మికులకు కనీస వేతనాలు నోటిపై చేశాము. దీని ద్వారా స్కిల్డ్ వర్కర్లకు 25.9 శాతం మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు 34.95 శాతం వేతనాలు పెరిగినాయని కార్మిక సోదరులకు తెలియపరచడానికి సంతోషిస్తున్నాను.

## పోరాట యోధుల గుర్తింపు

అమరవీరులు, పోరాటయోధులే తెలంగాణ రాష్ట్రం. వారి త్యాగాలకు విలువలేని లేని రాష్ట్రం జీవం లేని శరీరం లాంటిదని నేను భావిస్తాను. అందుకే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన యోధులను గుర్తించి, వారికి, వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలన్న లక్ష్యంతో ఇటీవలే శ్రీ కె.కేశవరావు, శ్రీ కోదండరాం గారి నాయకత్వంలో అధికారికంగా ఒక కమిటీని నియమించాం. ఆ కమిటీ నివేదిక ఆధారంగా తెలంగాణ పోరాట యోధులందరినీ సముచిత రీతిన సత్కరించి, వారిపట్ల మా చిత్తశుద్ధిని చాటుకుంటాం.

## ఆదర్శవంతంగా కుల గణన

దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వేను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టింది. రాష్ట్రంలో కులాల వారీగా సర్వే వివరాలను వెల్లడించింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతున్న జన గణనకు రాష్ట్రంలో చేపట్టిన సర్వే రోల్ మోడల్గా నిలిచిందని గర్వంగా ప్రకటిస్తున్నాను.

సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని చట్టాన్ని ఆమోదించి, 59 షెడ్యూల్డ్ కులాలను 3 గ్రూపులుగా ఉపవర్గీకరించి అమలు కూడా ప్రారంభించింది. విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అందించే బీసీ, ఎస్సీ ఎస్టీ చట్టాన్ని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని కూడా ప్రభుత్వం ఆమోదించింది.

## 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని ముందస్తు పండుగగా మార్చి 6 నుంచి ఈనెల 12 వరకు రాష్ట్రమంతటా "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల పాటు ప్రజా ప్రభుత్వం నిర్వహించింది. పరిశుభ్రత, ఫైళ్ల సత్వర పరిష్కారం, ప్రజారోగ్యం, పోషకాహారం, రహదారి భద్రత, సామాజిక సంక్షేమం, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల నివారణ, వ్యవసాయాభివృద్ధి, నాణ్యమైన విద్య, యువజన సాధికారత, క్రీడల ప్రోత్సాహం, మహిళల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, భద్రత, సాధికారత, సుస్థిర ప్రగతి లక్ష్యాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది.

## ఉద్యోగులకు రూ. కోటి బీమా పథకం

ప్రభుత్వ ఉద్యోగులు మాకు కుటుంబ సభ్యులతో సమానం. వారి కష్ట నష్టాలు మాకు తెలుసు. పదేళ్లుగా పేరుకుపోయిన వారి సమస్యలు మాకు తెలుసు. వాళ్లపై నిఘా, నిరంకుశ వైఖరి ఎలా సాగిందో మేం చూశాం. వాటి పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ఉన్నాం. వచ్చీ రావడంతోనే ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు మొదటి తారీఖునే పడేలా నిర్ణయం తీసుకున్నాం. ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న బిల్లులు, బకాయిల కోసం ప్రతినెలా అదనంగా వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం.

ఉద్యోగులకు కోటి రూపాయలతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టాం. వారికి ఆరోగ్య భద్రత, సామాజిక భద్రతను కల్పించే ఈ పథకం దేశ చరిత్రలోనే ఇదే మొదటిదని చెప్పేందుకు సంతోషిస్తున్నాను. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య పథకం (జుమా) అమలు చేయబోతున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

## ఆరోగ్య సంరక్షణలో ఆదర్శం

మాతా, శిశు మరణాల నిష్పత్తిని తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి ఇప్పటి వరకు దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేశాం. వరంగల్ హెల్త్ సిటీ, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ లో టిమ్స్, నిమ్స్ విస్తరణ, ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం, 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కవరేజీని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాం.

## మాదకద్రవ్యాలకు కళ్ళెం

డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం విషయంలో మేం చాలా పట్టుదలగా ఉన్నాం. సమాజాన్ని నిర్వీర్యం చేసే మత్తు పదార్థాల విషయంలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదు. దీని కోసం ప్రత్యేకంగా జూూ+ాజు (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ను ఏర్పాటు చేసిన విషయం మీకు తెలుసు. ఈగల్‌కి దాదాపు 59 వేల మంది యాంటీ డ్రగ్ సైనికులు మద్దతు ఇస్తున్నారు.

ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. షీ టీమ్స్, టీ-సేఫ్ సర్వీస్ ద్వారా మహిళల భద్రతకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది.

## మన సంస్కృతికి పెద్దపీట

పదేళ్లుగా నిలిచిపోయిన సినిమా అవార్డులను తిరిగి మనం ప్రారంభించుకున్నాం. మన సంస్కృతికి, మన అస్థిత్వానికి చిహ్నమైన ప్రజా గాయకుడు గద్దరన్న పేరుతో ఈ అవార్డులను ఇవ్వడం ద్వారా తెలంగాణ చరిత్రను, సంస్కృతిని సుసంపన్నం చేసే ప్రయత్నం చేస్తున్నాం. ఇది గద్దరన్నకు ప్రజా ప్రభుత్వం సమర్పిస్తోన్న నివాళి కూడా. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించాం. గిరిజన ఆచారాలను, సంప్రదాయాలను కాపాడుతూ వన దేవతల గద్దెల పునర్నిర్మాణం చేసుకున్నాం. ఇటీవలే యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాము. భద్రాచలం శ్రీరామాలయం అభివృద్ధి, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, బాసర జ్ఞానసరస్వతి ఆలయ అభివృద్ధి, కాళేశ్వరం ఆలయం అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇటీవలే సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించుకున్నాం. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి నది ఒడ్డున ఉన్న ఆలయాలను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్ల నిధులు కేటాయించాం. తద్వారా టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నాం. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులపై ఇటీవల పడిన ఆర్థిక భారాన్ని ప్రజా ప్రభుత్వం భరిస్తుంది. మెదక్ చర్చి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తెలంగాణ మత సామరస్యానికి ప్రతీక. అన్నీ మతాలు, అన్నీ కులాలు తెలంగాణ తల్లి ఒడిలో బిడ్డలే. అందరు బిడ్డలు తెలగాణ తల్లికి సమానమే.

ప్రణాళిక లేని ప్రయాణం గమ్యం చేరదు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మన దశ - దిశ ఏమిటన్న స్పష్టత లేదు. నలుగురు వ్యక్తుల ఆలోచనలే రాష్ట్ర భవిష్యత్ అన్నట్టుగా నాటి పరిస్థితి ఉండింది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేధావుల మధనంతో తెలంగాణకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం. ఇది వచ్చే వందేళ్ల పాటు తెలంగాణ గమ్యాన్ని గమనాన్ని నిర్దేశిస్తుంది. తెలంగాణను దేశంలోనే కాదు, ప్రపంచానికే గేట్ వేగా నిలబెట్టే శక్తి "తెలంగాణ రైజింగ్ - 2047" ఈ ప్రణాళికకు ఉంది.2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమే ఈ ప్రణాళిక.

## క్యూర్-ప్యూర్-రేర్ మోడల్

రాష్ట్రం మొత్తానికి ఒకటే మాస్టర్ ప్లాన్ అన్నది నాకు తెలిసి దేశంలోనే ఎక్కడా లేదు. ఈ ఆలోచనకు తెలంగాణనే నాంది. "తెలంగాణ రైజింగ్ - 2047" విజన్ డాక్యుమెంట్ లో క్యూర్ -ప్యూర్ -రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించాం. అభివృద్ధికి మూడంచెల వ్యూహాన్ని అనుసరిస్తున్నాం.

గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని క్యూర్ గా పరిగణిస్తాం. దీనిని ప్రపంచ స్థాయి సర్వీసెస్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటి వరకు ఉన్న హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ)ని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లుగా పునర్వ్యవస్థీకరించాం. పోలీసు వ్యవస్థ పరిధిని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లుగా మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని పునర్వ్యవస్థీకరించాం. ఈ ప్రాంతాన్ని పూర్తి పర్యావరణహితంగా, కాలుష్య రహితంగా తీర్చిదిద్దడమే ఈ ప్రణాళిక లక్ష్యం. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలించేందుకు హిల్ట్ పాలసీ తీసుకువచ్చాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈవీలకు లైఫ్ టాక్స్ తో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు, రోడ్డు టాక్స్ లలో మినహాయింపు ఇస్తున్నాం.

## చెరలోని చెరువులు కుంటలకు విముక్తి

హైదరాబాద్ నగరానికి ఒకప్పుడు సిటీ ఆఫ్ లేక్స్ అండ్ రాక్స్ అనే పేరుంది. కాల క్రమంలో చెరువులు, కుంటలన్నీ ఆక్రమణలు, కబ్జాలకు గురయ్యాయి. కోర్ అర్బన్ ఏరియాలో ఉన్న సరస్సులు, చెరువులు, ట్యాంకులను పునరుద్ధరించే బాధ్యతను హైడ్రాకు అప్పగించాం.

ఇప్పటివరకు దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన 1045 ఎకరాలకు పైగా ఆక్రమణ, కబ్జాలకు గురైన చెరువు భూములు, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నాం. ఇవి ఇకపై ప్రజల ఆస్తి.

## రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మెట్రో

కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వం తన ఆస్తులను అమ్ముకోవడమే తప్ప కొత్త ఆస్తులను సృష్టించింది లేదు. ప్రజా ప్రభుత్వం ఆ పద్ధతికి స్వస్తి చెప్పింది. తొలి సారి ప్రైవేటు నుంచి ఆస్తులను ప్రభుత్వ పరం... అంటే ప్రజల ఆస్తిగా మార్చింది. ప్రతిష్ఠాత్మక హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ నుంచి కొనుగోలు చేసి, ప్రజల ఆస్తిగా మార్చాం. ఫోర్త్ సిటీ నిర్మాణం, నగర విస్తరణ, పెరుగుతున్న ట్రాఫిక్, ఎయిర్ పోర్ట్ కనెక్టివిటీ అవసరాలు దృష్టిలో పెట్టుకొని ఫేజ్ 2 లో ఏడు కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించే ప్రతిపాదనలతో తయారు చేసిన డీపీఆర్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాం.

## మూసీ పునరుజ్జీవనం

హైదరాబాద్ స్వచ్ఛమైన, పర్యావరణహితమైన నగరంగా ఉండాలి. అప్పుడే ప్రపంచానికి ఆదర్శంగా మనం నిలబడే అవకాశం ఉంటుంది. ఉపాధి, ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం మిళితమైన అభివృద్ధి మనకు అవసరం. ఆ దిశగా చేసిన ఆలోచనే మూసీ ప్రక్షాళన. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి గాంధీ సరోవర్ వరకు ఫేజ్-1 ప్రాజెక్టుగా మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. మూసీ ప్రాజెక్టులో భాగంగానేగోదావరి ఫేజ్ -2, ఫేజ్-3 పనులు వేగంగా జరుగుతున్నాయి. గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు అనుసంధానించి 2.5 టీఎంసీల నీటిని మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు తరలిస్తారు. దీంతో సిటీలో సరిపడే తాగునీరు అందుతుంది. ఇటీవలే మంచిరేవుల వద్ద 1200 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వీర భద్రేశ్వరాలయం ఉన్నచోట శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. మత సామరస్యానికి ప్రతీకగా మూసీ పరివాహకంలో మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించేలా ప్రణాళికలు తయారయ్యాయి.

## ప్యూర్ మోడల్

ఔటర్ రింగ్ రోడ్ తరహాలో రీజినల్ రింగ్ రోడ్ నిర్మించుకుంటున్నాం. ఈ రెండింటి మధ్య ఉన్న ప్యూర్ (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ) ప్రాంతాన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మాన్యుఫాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దుతాం. ప్రధానంగా ఈ ప్రాంతంలో తయారీ పరిశ్రమలు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఎకో-ఇండస్ట్రియల్ పార్కులు, లాజిస్టిక్స్ కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది.

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తున్నాం. శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేయటం ద్వారా రీజనల్ కనెక్టివిటీ బలోపేతం అవుతుంది.

## రేర్ మోడల్

ఇది తెలంగాణ డీఎనఏకి గుండె కాయ. వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఈ జోన్ పరిధిలోకి వస్తాయి. ట్రిబుల్ ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఈ ప్రాంతం ఉంటుంది. సాగునీరు, వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ పరిశోధనలు, పంటల వైవిధ్యం ఇత్యాది అంశాలు ఈ పరిధిలో ఏర్పాటయ్యే పరిశ్రమలు, పరిశోధన కేంద్రాల ద్వారా జరుగుతాయి. రైతులను శ్రీమంతులను చేసే కార్యచరణ ఇందులో ప్రధానంగా ఉంటుంది.

## విమానాశ్రయాల అభివృద్ధి

రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటుకు మనం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆమోదం పొందాం. ఈ విమానాశ్రయాలను వేగంగా నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి అవసరమైన మొత్తం 950 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించింది. త్వరలోనే ఈ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

ప్రతి ఏటా జనవరిలో దావోస్ వెళ్లి పెట్టుబడుల ఆకర్షణకు తెలంగాణను ప్రమోట్ చేయడమే కాక... దావోస్ తరహా పెట్టుబడుల సదస్సు పెట్టాలన్నది మన ప్రభుత్వం ఆలోచన. దానికి తొలి ప్రయత్నంగానే గత ఏడాది డిసెంబర్ లో రెండు రోజుల పాటు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాం. ఈ సదస్సు ద్వారా దాదాపు రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలకు ఇది నాంది పలికింది. ఇటీవల ూాఖీ=ాచీ -- జఖీవీ ఇంటర్‌నేషనల్ ఏరో ఇంజిన్ ఎంఆరఓ ఫెసిలిటీ హైదరాబాద్లో నెలకొల్పడం తెలంగాణ పారిశ్రామిక పురోగతికి నిదర్శనం. ఇటీవలే హైదరాబాద్లో 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సును మన ప్రభుత్వం నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంచనాల్లో తెలంగాణ రాష్ట్రం టాప్ అచీవర్ గా నిలవడం హర్షణీయం.

ఇప్పుడు తెలంగాణ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల హబ్ గా మారుతోంది. దేశంలోని జీసీసీల్లో దాదాపు 20 శాతం హైదరాబాద్లోనే ఉన్నాయి. నాస్కామ్జిన్నవు ల్యాండ్ స్కేప్ రిపోర్ట్ 2026 ప్రకారం, గత ఏడాది దేశంలో కొత్తగా ఏర్పాటైన బీఎఫఎసఐ జీసీసీల్లో 50 శాతం హైదరాబాద్‌ను ఎంచుకున్నాయి.

ఇది మన విజయాలను కొత్త శిఖరాలకు చేర్చుతోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు తెలంగాణ టూరిజం పాలసీని రూపొందించుకున్నాం. దీంతో దాదాపు మూడు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. దావోస్లో న్యూ నెక్ట్స్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. 2030 నాటికి తెలంగాణ టాప్ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలబెట్టాలనేది లక్ష్యం. దీంతో రాబోయే రోజుల్లో 5 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి.

దేశంలోనే కాదు... ప్రపంచానికే తెలంగాణను గేట్‌వే గా నిలబెట్టాలన్నది నా స్వప్నం. దానికి మార్గం తెలంగాణ రైజింగ్ - 2047 డాక్యుమెంట్. 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి త్రి ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఉండాలన్నది ప్రజా ప్రభుత్వ సంకల్పం. దానికి ప్రజల అండదండలు కావాలి. మీ అందరి సహకారం. ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామన్న విశ్వాసం నాకు ఉంది. ఈ ఆర్థిక వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తెలంగాణ అభివృద్ధికి పునరంకితం కావాలని కోరుకుంటూ... మీ అందరికీ మరొక్కసారి రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు. జై హింద్! జై తెలంగాణ!







# జాతీయ స్థాయిలో ఆకాశ్ విద్యార్థుల ఘన విజయం

**తెలంగాణలో నాలుగో ర్యాంకుతో మెరిసిన మోహిత్ శేఖర్ శుక్లా**



కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి): దేశంలోని ప్రముఖ విద్యా సంస్థలలో ఒకటైన ఆకాశ్ విద్యాసేవల సంస్థ నిర్వహించిన ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో మొదటి వంద ర్యాంకుల్లో మొత్తం తొమ్మిది స్థానాలను సాధించి సంస్థ మరోసారి తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది. తెలంగాణకు చెందిన విద్యార్థి మోహిత్ శేఖర్ శుక్లా 319 మార్కులతో దేశవ్యాప్తంగా నాలుగో ర్యాంకు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు.సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా నాలుగో, పదిహేడో, ముప్పై ఐదో, నలభై రెండో, యాభై రెండో, యాభై తొమ్మిదో, అరవై మూడో, ఎనభై ఆరో, తొంభై నాలుగో ర్యాంకులను విద్యార్థులు సాధించారు. ఈ ఫలితాలు సంస్థలో అందిస్తున్న నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణకు నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు.తెలంగాణకు చెందిన విద్యార్థులు కూడా విశేష ప్రతిభ కనబరిచారు. రాష్ట్రం నుంచి ఇద్దరు విద్యార్థులు మొదటి వందలో, ముగ్గురు మొదటి రెండువందల్లో, ఎనిమిది మంది మొదటి వెయ్యి ర్యాంకుల్లో స్థానం సంపాదించారు. ముఖ్యంగా జయంత్ శేఖర్ 276 మార్కులతో తొంభై నాలుగో ర్యాంకు, హంజాలా అబెదీన్ 274 మార్కులతో 105వ ర్యాంకు సాధించారు.ఇతర ప్రతిభావంతులలో శివ తేజంషు 241 మార్కులతో 374వ ర్యాంకు, ఆలమూరి చైతన్య 225 మార్కులతో 634వ ర్యాంకు, రిషిత్ కైతం 223 మార్కులతో 676వ ర్యాంకు, దీపక్ నికేతన్ కార్తీక్ 218 మార్కులతో 799వ ర్యాంకు, అభిజీత్ రెడ్డి 217 మార్కులతో 844వ ర్యాంకు సాధించి సంస్థకు గౌరవం తీసుకొచ్చారు.ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల వంటి అత్యంత పోటీ పరీక్షలకు అవసరమైన భావనాత్మక అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించాలి.

# జర్నలిస్టులకు ఇండ్ల జాగాలు ఇవ్వాలి

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ మంత్రి శ్రీధర్ బాబుకు, కలెక్టర్‌కు వినతి**

**జర్నలిస్టుల ఇండ్ల జాగాల విషయంలో పాలసీ తయారు చేస్తున్నాం**

**రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రాధాన్యత ఉంటుంది**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**





ఇబ్రహీంపట్నం, జూన్ 2 ( నగరనిజం ) : హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచన మంచి పరిణామని, అదే క్రమంలో ఈ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలు కూడా సేకరించి ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష?కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి మంగళవారం వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి పలు అంశాలు వివరించారు. స్పంధించిన మంత్రి శ్రీధర్ బాబు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం పాలసీ తయారు చేస్తోందన్నారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇండ్ల జాగాలు ఇస్తే.. అందులో మొదట రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ఇచ్చిన తరువాత స్టేట్ వారికి ఇస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. జర్నలిస్టులను తప్పనిసరిగా ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాస్ చారి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వెంకటేశ్, శ్రీనివాస్, నర్సింహ్మా, రాజశేఖర్, సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అంజి, యాదయ్య, క్రాంతికుమర్, శ్రీశైలం, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ శివకుమార్ గౌడ్ , జిల్లా కమిటీ సభ్యులు శ్రీశైలం, అంజి, నియోజకవర్గాల అధ్యక్ష?, కార్యదర్శులు పి.జగన్, రాఘవేందర్ గౌడ్, నరేష్ , రాజు, జైచందర్, శంకర్, పంది శ్రీనివాస్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నూతన జెండా గద్దె నిర్మాణం



కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్ సర్కిల్ వద్ద నూతన జెండా గద్దె నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు జాలిగం రాకేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2014లో ఇదే ప్రాంతంలో జెండా గద్దె నిర్మించబడగా, ఇటీవల చేపట్టిన రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధి పనుల కారణంగా అది తొలగించబడింది. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నేపథ్యంలో తెలంగాణ భావజాలాన్ని ప్రతిబింబించేలా అదే ప్రదేశంలో మరలా నూతన జెండా గద్దెను నిర్మించి సిద్ధం చేశారు.ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పే విధంగా ప్రతి ఒక్కరూ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# అమరవీరుల త్యాగాలను విస్మరించడం బాధాకరం : బీఆర్ఎస్ నాయకులు



కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను చిరస్థాయిగా స్మరించుకునేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్మించిన అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారికంగా నివాళులర్పించకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభిపూర్ రాజన్న పిలుపు మేరకు పార్టీ నాయకులు అక్కడికి చేరుకుని అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో కుటుంబాలు త్యాగాలు చేశాయని, అమరవీరుల ఆశయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాలను భావితరాలకు గుర్తుచేస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల పోరాట ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, అలాంటి మహనీయులను ప్రతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్మరించుకోవడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నరేందర్, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ గౌడ్, రవి గౌడ్, రాకేష్ పాల్గొన్నారు.

# 131వ డివిజన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక లో జాలింగం రాకేష్





కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131వ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో జాతీయ జెండా మరియు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో ఉద్యమకారులు, దీ=ూ పార్టీ సీనియర్ నాయకులు జాలిగం రాకేష్ పాల్గొని ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో ఏర్పాటు చేసిన వేడుకలకు పార్టీ ముఖ్య నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు, నిరాహార దీక్షలు, విద్యార్థుల పోరాటాలు, ప్రజల త్యాగాలు ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని జాలిగం రాకేష్ అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాలు, పట్టణాలు, కాలనీల అభివృద్ధికి గణనీయమైన మార్పులు వచ్చాయని, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో తెలంగాణ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు.అలాగే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమం మొత్తం తెలంగాణ నినాదాలతో మారుమోగింది.

# రానున్న కాలంలో బిసిదే రాజ్యాధికారం

**గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి**



**హైద్రాబాద్ జూన్ 2 : హైదరాబాద్ గాంధీ భవనంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి రానున్న కాలంలో బిసి రాజ్యాధికారం తప్పనిసరిగా వస్తుంది రాజనాల శ్రీహరి అన్నారు.**

# కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు.. ఏఎల్ఎంకు మెమో.. అయినా ముందుకెళ్లని విచారణ!

**పూడూరు-కిష్టాపూర్ డివిజన్‌లో విచారణకు బ్రేక్ ఎవరిది?**

**లేఖ రాశామంటున్న ఏఈ.. మెమో అందలేదంటున్న ఏఎల్ఎం**





మేడ్చల్, జూన్ 2 (నగరం నిజం): పూడూరు–కిష్టాపూర్ డివిజన్ పరిధిలో వివాదాస్పద విద్యుత్ కనెక్షన్ వ్యవహారం రోజురోజుకు కొత్త ప్రశ్నలకు దారితీస్తోంది. ఈ అంశంపై నగరనిజం ప్రతినిధి సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి వివరణ కోరగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.విషయంపై ఏఈ రాంబాబును సంప్రదించగా, కాంట్రాక్టర్ సుభాష్ వ్యవహారానికి సంబంధించి పై అధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. అలాగే ఏఎల్ఎం సత్యనారాయణ గౌడ్‌కు మెమో సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.అయితే ఏఎల్ఎం సత్యనారాయణ గౌడ్‌ను వివరణ కోరగా, “ఏఈ గారు మెమో సిద్ధం చేశామని చెప్పారు. కానీ నేను వెళ్లి తీసుకోలేదు” అని సమాధానం ఇచ్చారు. దీంతో మెమో అధికారికంగా జారీ అయ్యిందా లేదా అన్న అంశంపై సందిగ్ధత నెలకొంది.మరోవైపు కాంట్రాక్టర్ సుభాష్‌పై పై అధికారులకు లేఖ రాసినట్లు ఏఈ చెబుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి శాఖాపరమైన చర్యలు చేపట్టలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేసిన తర్వాత విచారణ ప్రారంభమైందా? కాంట్రాక్టర్ నుంచి వివరణ తీసుకున్నారా? ఉన్నతాధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేశారన్న దానిపై స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఇదిలా ఉండగా, అధికారులను నగరనిజం ప్రతినిధి సంప్రదించిన అనంతరం కాంట్రాక్టర్ సుభాష్ ఫోన్ చేసి మాట్లాడడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారిక వ్యవహారంలో కాంట్రాక్టర్ జోక్యం ఎందుకు అవసరమైందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఒకవైపు కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు చేసినట్లు, మరోవైపు ఏఎల్ఎంకు మెమో సిద్ధం చేసినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, విచారణ మాత్రం ముందుకు సాగకపోవడం పలు సందేహాలకు దారితీస్తోంది. “ఫిర్యాదు ఉంది... మెమో ఉంది... కానీ చర్యలు ఎక్కడ?” అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ప్రజలు కోరుతున్నారు.

# పూడూరులో విషాదం..
# ఈతకు వెళ్లిన యువకుడు మృత్యువాత

**లోతైన నీటి గుంతలో మునిగి బీటెక్ యువకుడి మృతి**



మేడ్చల్, జూన్ 2 (నగరం నిజం): సరదాగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన విషాద ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూడూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన కావలి ఉపేందర్ (22) తన స్నేహితులతో కలిసి గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం సమీపంలోని క్రషర్ వద్ద ఉన్న లోతైన నీటి గుంతల వద్దకు వెళ్లాడు. అక్కడ స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు లోతైన నీటిలోకి వెళ్లిన ఉపేందర్ బయటకు రాలేక మునిగిపోయాడు.ఈ విషయాన్ని గమనించిన స్నేహితులు వెంటనే స్థానికులకు సమాచారం అందించగా, వారు సహాయక చర్యలు చేపట్టారు. అయితే అప్పటికే ఉపేందర్ మృతి చెందినట్లు తెలిసింది. ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కాగా, మృతుడు ఉపేందర్ ఇటీవలే ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉన్నత చదువులు పూర్తి చేసి భవిష్యత్ జీవితంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువకుడు అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగం , తెలంగాణ ఉద్యమకారుల పోరాటం ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) జూన్ 2,ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ లో అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా విద్యార్థులు , న్యాయవాదులు , ఉద్యోగస్తులు , డాక్టర్లు , వివిధ ప్రజా సంఘాలు మరియు తెలంగాణకు అనుకూలంగా ఉన్న రాజకీయ పార్టీలు పోరాటం చేస్తే గాని ఈరోజు తెలంగాణ రాలేదు . మేధావుల యొక్క మేధో మదనం తెలంగాణ రాష్ట్ర సాధనకు చాలా దోహదపడిందని అన్నారు . ప్రొఫెసర్ జయశంకర్ సార్ సిద్ధాంతం తెలంగాణ సాధనకు మూలం . స్వరాష్ట్రం కోసం 1969 నుండి 2014 వరకు తెలంగాణ ఆత్మ గౌరవం కొరకు ,నీళ్ళు,నిధులు , నియమకాల కొరకు అలుపెరగని పోరాటం చేస్తే గాని ఈ తెలంగాణ ఏర్పడలేదు . తొలి ఉద్యమంలో 369 మంది , మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకుంటే కానీ మనకు ఇప్పుడు ఉన్నటువంటి తెలంగాణ రాలేదు . అంటే దాని అర్థం ఏమిటంటే త్యాగాల పునాదుల మీద ఈ తెలంగాణ ఏర్పడిందని ,పోరాటాల పురిటి గడ్డ అయినటువంటి తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల వల్ల సిద్ధించింది . ప్రథమ ఉద్యమకారుడైన ప్రకాష్ కుమార్ జైన్ ఖమ్మం గార్లవాసి , మలిదశలో ఉద్యమకారులు శ్రీకాంత్ చారి , ఇషన్ రెడ్డి , యాదన్న , యాది రెడ్డి , ఠను నాయక్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల సోనియాగాంధీ తీవ్రమైన మనస్థాపనకు గురై తెలంగాణను ప్రకటించింది . తెలంగాణ అంటేనే ఆత్మగౌరవం . తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , తవిడి శెట్టి రామారావు , గుంతేటి వీరభద్రం , పగడాల నరేందర్ , బచ్చల పద్మాచారి , నెలవెల్లి వెంకటేశ్వరావు , షేక్ అబ్బాస్ బత్తిన మధుగౌడ్ లింగనబోయిన సతీష్ , రవిచంద్ర చౌహాన్ , దేవిరెడ్డి విజయ్ బాలిన భాస్కర్ రెడ్డి , దరిపల్లి వీరబాబు , మోత్కురి వేంకటేశ్వరా చారి , భుక్య శ్రీనివాస్ నాయక్ , దరిపల్లి వీరబాబు , గోవిందు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కోడిరెక్క ఉమాశంకర్ , గాజుల రవి కుమార్ , ఆసిఫ్ , బురాన్ , కోటేశ్ యాదవ్ , బాసాటి హనుమంతరావు , రెడ్డబోయిన వరలక్ష్మి , గ్లోరి , కమలమ్మ , ధనలక్ష్మి , స్వరూప , కోసూరి వీరబాబు పగడాల నాగరాజు పగడాల శీను గాలి రాము ఇనుప శీను లంజేపల్లి బాబు నార్పొంగు వెంకట్ , పరికపెల్లి ఎల్లయ్య ,ఎస్ కే యాకూబ్ , సుందర్రావు తదితరులు పాల్గొన్నారు .

# బాపునగర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపునగర్ ప్రాంతంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, ప్రజలు కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే ప్రాంతమంతా తెలంగాణ జెండాలతో కళకళలాడగా, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకంతో పాటు తెలంగాణ జెండాను ఆవిష్కరించి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కొని, తమ ప్రాణాలను సైతం అర్పించిన ఉద్యమకారుల త్యాగాలను ఎప్పటికీ మరవలేమని పలువురు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం అనేది కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాకుండా ఆత్మగౌరవం, స్వాభిమానం కోసం జరిగిన ప్రజా ఉద్యమమని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, గ్రామీణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో తెలంగాణ విశేష అభివృద్ధిని సాధించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెంటయ్య, పోచయ్య, మల్లారెడ్డి, ఎల్లారెడ్డి, కృష్ణ, బంటు నరేష్, ప్రదీప్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, ఆడమ్, విఘ్నేష్, శేఖర్, నరేందర్, వికాస్, వెంకట్, దామోదర రెడ్డి, శివలీల, సుజాత, గీత తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో ప్రజల కలలు నెరవేరాయని అన్నారు. ముఖ్యంగా యువత తెలంగాణ చరిత్రను తెలుసుకుని సమాజ సేవలో ముందుండాలని, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.

# అత్తాపూర్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





కుత్బుల్లాపూర్, 2 జూన్ (నగర నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్తాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన జెండా స్థంభం వద్ద బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు నల్లోల యాదగిరి, అత్తాపూర్ గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ కలిసి తెలంగాణ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ఎన్నో త్యాగాలు జరిగాయని, ఉద్యమకారుల పోరాట ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరిగాయని, ప్రజల జీవన విధానంలో గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. గ్రామ యువత, మహిళలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై తెలంగాణ నినాదాలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం గులాబీ జెండాలతో అలంకరించగా పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్రను ఎప్పటికీ మరవకూడదని అన్నారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్పీ కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుర్రాల బాలరాజు



హైదరాబాద్ 2 జూన్ (నగర నిజం ప్రతినిధి): ప్రముఖ ఏబీఎన్ ఛానల్ కెమెరామెన్ మరియు ఏ1 ఛానల్ రిపోర్టర్ గుర్రాల బాలరాజు, ఎస్పీ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఎంతో ఆప్యాయతతో జరిగిన ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.జర్నలిజం రంగంలో పనిచేస్తున్న పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్రాల బాలరాజు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి తగిన గౌరవం మరియు సహకారం అందాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.పాత్రికేయుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ కృష్ణారెడ్డి, మీడియా సమాజానికి అద్దంలాంటిదని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల సేవలు అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మీడియా ప్రతినిధులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తామని, ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అనంతరం కొద్దిసేపు పలు సామాజిక అంశాలు, ప్రస్తుత పరిస్థితులపై చర్చించుకున్నారు. ఎస్పీ కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు అభిమానులు, స్నేహితులు, పాత్రికేయులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్పీ కృష్ణారెడ్డి సేవలను అభినందిస్తూ ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఫలితమే నేటి అభివృద్ధి: టీపీ జేఏసీ నేతలు



నగర నిజం సంగారెడ్డి, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నటరాజ్ చౌరస్తా వద్ద గల తెలంగాణ దీక్ష స్థల్‌లో టీపీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీ జేఏసీ జిల్లా చైర్మన్ వై. అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు తుల్జారెడ్డి, బీసీ జేఏసీ చైర్మన్ ప్రభు గౌడ్, టీపీ జేఏసీ నాయకులు అనంతయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, కుమ్మరి సాయిలు, బందన్న గౌడ్, టీపీ జేఏసీ కోఆర్డినేటర్ శ్రీధర్ మహేంద్ర, టీజేఎస్ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సాయి వరాల, టీపీ జేఏసీ నాయకులు చంద్రారెడ్డి, శిరోమణి, అశోక్, మానస, న్యాయవాది నర్సింగ్ రావుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# టిప్పర్ లారీ ఢీకొని కార్మికుడు మృతి



నగర నిజం తెల్లాపూర్ జూన్ 2: విధులకు వెళ్తున్న ఓ నిర్మాణ కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పరిధిలోని రాజపుష్ప రోటరీ వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకుంది.మృతుడు జనార్దన్ రావుగా గుర్తించారు. ఆయన తెల్లాపూర్‌లోని విజన్ హర్ష నిర్మాణ సంస్థలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగానే మంగళవారం ఉదయం సుమారు 7.30 గంటలకు తన నివాసం నుంచి మోటార్‌సైకిల్‌పై విధులకు బయలుదేరాడు. ఉదయం 8.40 గంటల సమయంలో రాజపుష్ప రోటరీ వద్దకు చేరుకోగా, అదే దారిలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టిప్పర్ లారీ (టీజీ07వీ399) ఆయన మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో జనార్దన్ రావుకు తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదం అనంతరం స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గీతంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

**ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులు, సిబ్బంది పిల్లలు**

**క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహణ**



నగర నిజం జూన్ 02 సంగారెడ్డి జిల్లా ఉద్యోగుల సంపూర్ణ అభివృద్ధి, శ్రేయస్సు పట్ల తన నిబద్ధతలో భాగంగా, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్, అధ్యాపకులు, సిబ్బంది పిల్లల కోసం వేసవి క్రీడా శిబిరాన్ని ప్రారంభించింది. వేసవి సెలవులలో వారికి క్రమబద్ధమైన క్రీడా శిక్షణను అందించడమే లక్ష్యంగా దీనిని ఆరు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రూపొందించారు.ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన క్యాంపస్ కోచ్ ల మార్గదర్శనంలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్, క్రికెట్ లో శిక్షణను అందిస్తున్నారు. క్రమం తప్పని శిక్షణా తరగతుల ద్వారా, ఇందులో పాల్గొనేవారు జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను అలవరచుకుంటూ, ప్రాథమిక క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని పొందుతారు.శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా యువ మనస్సులను తీర్చిదిద్దడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. చిన్న వయస్సులోనే పిల్లలకు క్రీడలను పరిచయం చేయడం ద్వారా, గీతం హైదరాబాద్ ప్రాథమిక స్థాయిలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడానికి, క్రమశిక్షణను అలవర్చడానికి ప్రయత్నిస్తోంది.క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ నేతృత్వంలోని ఈ చొరవ, చైతన్యవంతమైన, సమ్మిళిత క్యాంపస్ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై గీతం యొక్క నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుంది. ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అర్థవంతమైన భాగస్వామ్య అవకాశాలను కల్పించడం ద్వారా 'గొప్ప ప్రదేశంలో తాము పనిచేస్తున్నాం' అనే సంస్కృతిని పెంపొందించాలనే సంస్థ యొక్క విస్తృత మానవ వనరుల దార్శనికతకు అనుగుణంగా దీనిని రూపొందించారు.ఈ కార్యక్రమం గురించి క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ అధికారులు మాట్లాడుతూ, ఈ శిబిరం కేవలం క్రీడా శిక్షణకు మాత్రమే పరిమితం కాదని, ఇది చిరస్మరణీయ అనుభవాలకు వేదికగా నిలవడం, చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడం, గీతం కుటుంబాల మధ్య సామూహిక భావనను బలోపేతం చేయడం వంటి వాటికి సంబంధించినదని వివరించారు.తరగతి గదులు, కార్యాలయాలకు అతీతంగా అభ్యసనం, అభివృద్ధి విస్తరించి, వ్యక్తులు, కుటుంబాల సంపూర్ణ ఎదుగుదలకు, శ్రేయస్సుకు దోహదపడతాయన్న గీతం హైదరాబాద్ నమ్మకాన్ని ఈ వేసవి క్రీడా శిబిరం మరింత బలపరుస్తోంది.

# ఆర్కేపురం,ఎన్టీఆర్ డివిజన్‌లలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆర్కే పురం డివిజన్ జూన్ 2 (నగరనిజం)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా ఆర్కేపురం,ఎన్టీఆర్ డివిజన్ లో జాతీయ జెండా తో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసిన మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ అరవింద్ శర్మ,ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని తెలంగాణ ఉద్యమాన్ని నడిపి కెసిఆర్ తెలంగాణను సాధించారని ఈ సందర్భంగా అరవింద్ శర్మ గుర్తు చేశారు. కెసిఆర్ పాలన లో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండే వాళ్ళని తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేదని అన్నారు.కాంగ్రెస్ పాలన లో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని అన్ని వర్గాల ప్రజల లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు.కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికి దిక్కుచూచి అయ్యాయని పెండ్యాల నగేష్ తెలిపారు.ఎప్పుడు ఎలక్షన్ లు వచ్చిన ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పాలన అంతమొందించి మళ్లీ కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని నగేష్ తెలిపారు.రాబోయే బీఆర్ఎస్ పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు,కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు కొంద్రు శ్రీనివాస్, వెంకటేష్, గొడుగు శ్రీనివాస్, శేఖర్, ఉద్యమకారులు,పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తి తెలంగాణ రాష్ట్రం మండల సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్ రెడ్డి



మొయినాబాద్, జూన్ 2 (నగర నిజం): ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తితో సాధించుకున్న స్వరాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని మండల సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్రెడ్డి, మండల ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షురాలు గోటూరి అనితరెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మండల అభివృద్ధి అధికారి హిమబింధులు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, యువజన సంఘాలు, గ్రామ పంచాయతీ లలో జాతీయ జెండాలు ఎగరవేశారు. అదే విధంగా ఆయా పార్టీల నాయకుల పార్టీ జెండాలను గ్రామాలలో ఎగరవేశారు. కాశిం బౌలిలో మండల సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్రెడ్డి పంచాయతీ కార్యాలయం ముందు జెండా ఎగరవేయగా, మండల పరిషత్ కార్యాలయం పై ఎంపిడివో హిమబింధు, కేతిరెడ్డిపల్లిలో సర్పంచ్ గోపియాదయ్య, మొత్కుపల్లిలో సర్పంచ్ సంపూర్ణరాములు, అమ్డాపూర్ ఎం. కృష్ణ, చిన్నమంగళారంలో తలారి లక్ష్మిబాలయ్య, వెంకటాపూర్లో అర్చన అబ్రియెడ్డిలు గ్రామ పంచాయతీల కార్యాలయం ముందు జెండాలు ఎగరవేశారు. గ్రామంలోని నాయకులు, ప్రజలను ఆహ్వానించి అందరికి స్వీట్లు పంచిపెట్టారు. దీంతో గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవ ఉత్సావలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.

# హయత్‌నగర్ డివిజన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**

**ముఖ్యఅతిథిగా: మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి**



ఎల్‌బీనగర్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను చెన్నగౌని శ్రీధర్ గౌడ్, సామ తిరుమల్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నగౌని శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విశ్వాసం తగ్గిందని ఆయన పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు, విద్యార్థులు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో పలు శాఖలకు మంత్రులను నియమించడంలో నిర్లక్ష్యం వహించిందని, విద్య, హోం, పురపాలక రంగాల్లో పాలన సంతృప్తికరంగా లేదని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నక్క రవీందర్ గౌడ్, సాగర్, గుడాల మల్లేశ్ మహిళా నాయకురాలు మల్లేశ్వరి రెడ్డి, అంజలి గౌడ్, దేవరాం నాయక్, నేలపట్ల యాదగిరి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హయత్‌నగర్ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు దేవరాం నాయక్"**



ఎల్‌బీనగర్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ నాయకులు నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ సాధనలో పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా "హయత్‌నగర్ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు దేవరాం నాయక్" మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆకాంక్షల ఫలితమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో గిరిజన సమాజం పాత్ర మరింత పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెగావత్ మోహన్ నాయక్, బానోత్ ప్రకాష్ నాయక్, నిరంజన్ నాయక్ తదితర గిరిజన నాయకులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**వీరన్నగుట్టలో జాతీయ, బీఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ -అమరవీరులకు ఘన నివాళులు**



ఎల్.బి.నగర్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారస పార్టీ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులచే జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయం, సాగునీరు, విద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమం తదితర రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని, అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, జగదీశ్ యాదవ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, రాంచంద్ర రెడ్డి, కెకెఎల్ గౌడ్, పరమేష్ గౌడ్, అనిల్ కుమార్, బాలరాజ్, రవి, నర్సింహా యాదవ్, నాగార్జున రెడ్డి, పుణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# తెలంగాణ వ్యవహారాల్లో ఆంధ్ర పాలకుల జోక్యాన్ని సహించబోము : ప్రొఫెసర్ కోదండరాం

**టి.జేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**



హైదరాబాద్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లిలోని టి.జేఎస్ రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. టి.జేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై మహనీయులకు పుష్పాంజలి ఘటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర గీతాలాపన నిర్వహించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ వేలాది అమరుల త్యాగాలు, లక్షలాది ఉద్యమకారుల పోరాటాలు, కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ఉద్యమ ఆశయాల సాధన కోసం ఇంకా కృషి కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొన్నప్పటికీ, తెలంగాణ వనరులు మరియు వ్యవహారాలపై ఆంధ్ర పాలక వర్గాల జోక్య ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించే చర్యలను ఖండిస్తూ, తెలంగాణ వ్యవహారాల్లో బాహ్య జోక్యాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచే వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని పేర్కొన్న ఆయన, భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ మహిళ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుష్ప నీలా గౌడ్ , మరియు టీజేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పానుగల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన: ఎస్సై సి కురుమయ్య**



వనపర్తి జిల్లా;, 2 జూన్ (నగర నిజం : పానుగల్ మండలం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్న సందర్భంగా పానుగల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన వేడుకలు దేశభక్తి, రాష్ట్రాభిమానంతో కళకళలాడాయి. ఎస్ఐ కురుమయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.మంగళవారం పానుగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తొలుత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగరవేసి, పోలీస్ సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాల ఆలపనతో పోలీస్ స్టేషన్ పరిసరాలు దేశభక్తి భావాలతో మార్మోగిపోయాయి.ఈ వేడుకల్లో పానుగల్ ఎస్సై పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం క్రమశిక్షణతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన వెనుక ఎన్నో ఉద్యమాలు, అనేక మంది అమరవీరుల త్యాగాలు ఉన్నాయని గుర్తుచేశారు. "ఎంతో మంది ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటం, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. వారి త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమే" అని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారారని తెలిపారు. పాల్గొన్నవారు యాదగిరి హెచ్ సి, ఎల్ల స్వామి పిసి, శ్రీనివాస హెచ్ సి, చెన్నయ్య హెచ్ సి, శేఖర్ హెచ్ సి, వర్మ పి సి, జయరాజు పీసీ, అంజి హెచ్ జి, తదితరులు ఉన్నారు.

# అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి

**చిన్నశంకరంపేట్‌లో అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి కార్యక్రమం**



మెదక్ బ్యూరో : నగర నిజం : మెదక్ జిల్లా చిన్నశంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, తూప్రాన్ డీఎస్పీ, తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ తదితర అధికారులు అమరవీరులకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


# కెసిఆర్ నాయకత్వంలో విద్యార్థి, ఉద్యమకారుల పోరాట ఫలితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

**ఉప్పల చారిట్రబుల్ చైర్మన్ -**

**(రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్) ఉప్పల వెంకటేష్**







కల్వకుర్తి: నగర నిజం జూన్ 2 కల్వకుర్తి నియోజకవర్గంలో మంగళవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేసి నివాళు లర్పించడం జరిగింది.అనంతరం కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద వేసవి ఎండల దృష్టిలో పెట్టుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 78 రోజులపాటు ఉచితంగా నిర్వహించిన అంబలి కేంద్రం మరియు చలివేంద్రం ముగింపువి కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఆర్య వైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అక్కడి నుండి కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ చెందిన సల్మా మైనార్టీ కుటుంబం ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి ఇంటి వద్దకు చేరుకుని ఇల్లు నిర్మాణం చేపిస్తానని చెప్పడం జరిగింది.కల్వకుర్తి నియోజకవర్గం లో అన్నదాతను ఆదుకోవాలని సమయానికి వడ్లను ,మొక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు వేయాలని కల్వకుర్తి తిరుపతి హైవే పైన వడ్లను ఎండపెట్టిన రైతుల వద్దకు వెళ్లి వారికి మద్దతుగా నిలవడం జరిగింది.అక్కడి నుండి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైన బిఆర్ఎస్ పార్టీ తర్నికల్ నాయకుడు సురేష్ గౌడ్ ఇంటికి చేరుకొని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ రావు, భావండ్ల మధు, కౌన్సిలర్లు రాము నాయక్,సుశీల,ఈశ్వరయ్య, మనోహర్ రెడ్డి,దారమోని గణేష్ ,ఆర్య వైశ్యులు శ్రీనివాసులు,ప్రసాద్,పూరి రమేష్,సర్పంచులు మరియు మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్ , మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ బ్యూరో : నగర నిజం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా గ్రామసభల నిర్వహణపై మంగళవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మెదక్ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ,ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల నిర్వహణతోపాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజల్లో అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు.జూన్ నెల నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజాస్వామ్య భాగస్వామ్యం పెంచాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా మారాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాల సన్నద్ధత, విస్తృత స్థాయి మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణతో పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు విస్తృత స్థాయిలో చేరువ కావాలని సూచించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయాలని డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు.విసి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామసభలు, వార్డు సభలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలను కొనసాగిస్తూనే గ్రామ సభలను కూడా నిర్వహించాలన్నారు. మండలాల వారీగా అనుకూలమైన తేదీలను చూసుకొని ఆ నాలుగు తేదీలలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరిగేలా చూడాలని డిపిఓకు ఆదేశించారు. ఈ గ్రామ సభల్లో బాల్య వివాహాల నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. వీటితో పాటుగా రైతాంగం పంట మార్పిడి దిశగా అడుగులు వేసేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. వరి పంటకు ఆసక్తి చూపినట్లయితే సన్న రకం వరి పంటను వేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పైన ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంకుడు గుంతల ప్రాధాన్యత, మొక్కల పెంపకంపై చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రానున్న వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ ,గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ అధికారి యాదయ్య, అగ్రికల్చర్ అధికారి దేవ్ కుమార్,డి ఎస్ పి లు ఇతర అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభాత్‌నగర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులు.. జాతీయ, బీఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ**



ఎల్బీనగర్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ నాయకత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఉద్యమ ఆశయాలను కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి, నర్సిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, త్రివేది, నాగలక్ష్మి, శోభారాణి, పవన్, కడియం మోహన్‌రాజ్, సుధాకర్, గట్టు శ్రీను, రమణారెడ్డి, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, ప్రవీణ్ చారి, అజయ్, ప్రభాకర్, జాఫర్, శ్రీశైలం యాదవ్, సంతోష్ యాదవ్, సంగీత, అనిత, సరిత, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, జలంధర్, పులి కిరణ్, సాయి ప్రశాంత్, సాయి, గణేష్, అఖిల్, నాగరాజు, బాలు, వెంకటేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట డివిజన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించిన బీఆర్ఎస్ నాయకులు**

**కొత్తపేట డివిజన్‌లో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు విజయ గౌడ్**



ఎల్బీనగర్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట డివిజన్‌లో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు విజయ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న ప్రజల స్వప్నమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని, ఉద్యమ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు సూచించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్, శ్రీశైలం, వంజరి రాజేందర్, సంతోష్, చంద్రశేఖర్ పాటిల్, జహీర్, విశ్వేశ్వరరావు, మహేశ్వర్ రెడ్డి, సంపత్, నిఖిల్, మహబూబ్, హేమలతతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు మరియు బీఆర్ఎస్ సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వైఎస్సార్ చౌరస్తాలో జాతీయ పతాక ఆవిష్కరణ.. అమరవీరులకు నివాళులు**



ఎల్బీనగర్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్మన్‌ఘాట్ డివిజన్‌లోని వైఎస్సార్ చౌరస్తా వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ వార్డ్ సభ్యుడు కోయిలకొండ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రీనాథ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితంగా ఆవిర్భవించిందని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొంటూ, ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడమే వారికి నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల వెంకటరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గోపాల్ ముదిరాజ్, ఎరుకల విశ్వనాథ్, జంగయ్య గౌడ్, పోల బాలకృష్ణ, సక్కెరి పరమేశ్వర్, సాగర్, సురేష్, మీదింటి మహేష్, మూల విజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గంగారం యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్లెం సుజాత రెడ్డి**






హైదరాబాద్, జూన్ 2 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "మాజీ రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కల్లెం సుజాత రెడ్డి" పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయులకు నివాళులర్పించారు. "కల్లెం సుజాత రెడ్డి" మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ గర్వంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మరియు సామాజిక న్యాయం సాధన కోసం అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్‌లో కిడ్జీ ప్రీ-స్కూల్ అడ్మిషన్ల ప్రారంభం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రకటన..

**ముఖ్య అతిథిగా పేరాల శేఖర్ జీ**

**మాధవనగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్**





ఎల్బీనగర్, జూన్ 2 (నగర నిజం): ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కర్మన్‌ఘాట్ డివిజన్ మాధవనగర్ కాలనీలో ఉన్న కిడ్జీ ప్రీ-స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు పేరాల శేఖర్ జీ ముఖ్య అతిథిగా హాజరై అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా పేరాల శేఖర్ జీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు పునాది వేసే ప్రాథమిక విద్యా సంస్థలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కర్మన్‌ఘాట్ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందించే ప్రీ-స్కూల్ ఏర్పాటు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. స్కూల్ నిర్వాహకులు వినయ్ రెడ్డి, రాకేష్ మాట్లాడుతూ ప్లే గ్రూప్, నర్సరీ, జూనియర్ కేజీ, సీనియర్ కేజీ తరగతుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పిల్లల సృజనాత్మకత, మేధో వికాసం, వ్యక్తిత్వాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఆధునిక బోధనా విధానాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వివరించారు. కర్మన్‌ఘాట్‌లోని మాధవనగర్ కాలనీ, రోడ్ నెం. 1లో ఉన్న ఈ విద్యాసంస్థలో అడ్మిషన్లకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 98497 21222 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవనగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, టీఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, దుర్గానగర్ కాలనీ అధ్యక్షుడు వంగ జగన్నాథ్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు బూరం వెంకటేష్, రామకృష్ణ చారి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పంజాబ్‌లో తిరగొచ్చు నేను తెలంగాణలో అడుగుపెట్టొద్దా - జనసేన అధినేత పవన్ కళ్యాణ్


**ఉగ్రవాదం కంటే ప్రాంతీయ విద్వేషాలు ప్రమాదకరమన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**ఆడా ఉంటా... ఈడా ఉంటానన్న గబ్బర్ సింగ్**

**హైదరాబాద్ గడ్డపై గర్జించిన జనసేనాని**

**తెలంగాణ మేధావులను ఆలోచనలో పడేసిన పవన్ వ్యాఖ్యలు**





రాజేంద్రనగర్, జూన్ 2(నగరనిజం ప్రతినిధి) గులాబీ దళపతిగా కేసీఆర్ పంజాబ్ రాష్ట్రంలో పర్యటించంగా లేనిదీ నేను తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తే అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు జనసేనాని... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగమే తప్ప ఇది పాకిస్తాన్ కాదని పవన్ కళ్యాణ్ తెలంగాణ నేతలకు చురకలు అంటించారు పవన్ కళ్యాణ్. తెలంగాణలో తన పర్యటన పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్న తెలంగాణ నేతలపై భగ్గుమన్న పవన్ కళ్యాణ్..... తెలంగాణ రాష్ట్రం మీ అబ్బ జాగీర్ కాదని కుండ బద్దలు కొట్టారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో పర్యటించారు. ఈ మేరకు హైదరాబాద్ గచ్చిబౌలి సమీపంలోని తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన పవన్ కళ్యాణ్..... తన పర్యటన పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్న రాజకీయ పార్టీల నేతలకు చురకలు అంటించారు. గతంలో టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆర్ గుంటూరు వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీని స్థాపించడంతో కేసీఆర్ నిర్ణయాన్ని తాను స్వాగతించిన విషయాన్ని మర్చిపోరాదని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధినేతగా కేసీఆర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోనే కాకుండా పంజాబ్ రాష్ట్రంలో సైతం పర్యటించారని గుర్తు చేసిన పవన్ కళ్యాణ్.... కేసీఆర్ పంజాబ్ రాష్ట్రంలో పర్యటించంగా లేనిది తాను తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో భూభాగమే తప్ప ఇది శత్రుదేశం కాదని ఆయన గుర్తు చేశారు. ఎక్కడో తమిళనాడు లో స్థిరపడ్డ తెలుగు చిత్ర సీమ హైదరాబాద్ నగరానికి ఎలా తరలివచ్చిందని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయ విద్వేషాలు ఎంతో ప్రమాదకరమని జనసేనాని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో తన పర్యటనను వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలకు పవన్ కళ్యాణ్ సవాలు విసిరారు. సినీ హీరోగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తాను ఆడా ఉంటా.... ఈడా ఉంటానని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు.అవసరమైతే ఇక్కడ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం పోటీ చేసేందుకు వెనుకడే ప్రసక్తే లేదని పవన్ కళ్యాణ్ కుండ బద్దలు కొట్టారు. ఒక భారతీయుడిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే తాను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక కొండగట్టు హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు.అంతేకాకుండా గత ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సంభవించిన వరదల నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కోటి రూపాయల విరాళం ప్రకటించిన విషయాన్ని మరచిపోరాదని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు.

# తెలంగాణ జాతిపిత కేసీఆర్ -గులాబీ నేత చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్

**శంషాబాద్ (మం) పెద్ద షాపూర్ లో మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**గులాబీ శ్రేణులతో పాటు స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్**




రాజేంద్రనగర్, జూన్ 2(నగరనిజం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన కేసీఆర్ తెలంగాణ జాతి పిత అని ఆ పార్టీ యువ నేత, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఒక క్రమ పద్ధతిలో నిర్వహించిన కేసీఆర్.... రాష్ట్ర సాధన కోసం చివరికి తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని చంద్రశేఖర్ గుర్తు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ వేదికగా నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ సర్పంచ్, గులాబీ పార్టీ నేత చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు గులాబీ పార్టీ జెండాను ఆవిష్కరించిన చంద్రశేఖర్ ముదిరాజ్.... దివంగత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం తో పాటు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్..... తెలంగాణ రాష్ట్ర సాధన లో కేసీఆర్ పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని ఆయన ప్రశంసించారు. అమరవీరుల త్యాగాలతో కేంద్రం దిగిరాకపోతే కేంద్రం మెడలు వంచడానికి కేసీఆర్ చివరికి తన ప్రాణాలు సైతం లెక్క చేయలేదని చంద్రశేఖర్ ముదిరాజ్ గుర్తు చేశారు. కేసీఆర్ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్న చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్..... కేసీఆర్ ఆశయాల సాధనకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు నిర్మల హనుమంతు యాదవ్, పెళ్లి మడుగు బాలు గౌడ్, గండి పరమేశ్వరి పవన్, పూర్ణ కుమార్, కొమ్మగళ్ళ సుమలత, మల్లేష్, ఆవుల శాంతమ్మ, యాదయ్య తదితర పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ పండుగ వేళ... గులాబీ గూటిలో గుబులు!

**ఆవిర్భావ దినోత్సవం రోజే మళ్లీ బయటపడ్డ అసంతృప్తి**

**ఉద్యమకారుల ఆవేదనతో మేడ్చల్ బీఆర్ఎస్‌లో కలకలం**

**ఎమ్మెల్యే మల్లారెడ్డి తీరుపై నేతల బహిరంగ విమర్శలు**



మేడ్చల్, జూన్ 2 (నగర నిజం):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ మేడ్చల్ బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు తగిన గౌరవం, గుర్తింపు దక్కడం లేదంటూ పలువురు నాయకులు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు.మేడ్చల్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా శ్రమించిన వారిని విస్మరించి, ఇటీవల పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత కల్పించడం సరైన విధానం కాదని మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలు, నాయకుల కృషిని గుర్తించాల్సిన రోజునే వారి మనోభావాలు దెబ్బతినే పరిస్థితులు నెలకొనడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులను పక్కనపెట్టి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూడా గతంలో వ్యక్తమైన సమస్యలు, అసంతృప్తులు అలాగే కొనసాగుతున్నాయని నేతలు పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడిన వారిని గౌరవించేలా పార్టీ వ్యవహరించాలని, ఉద్యమకారులకు తగిన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ పరిణామం మేడ్చల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారగా, తెలంగాణ పండుగ వేళ గులాబీ గూటిలో వినిపించిన అసంతృప్తి స్వరాలు రానున్న రోజుల్లో ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తాయో అన్న ఆసక్తి నెలకొంది.

# తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ జనరల్ బాడీ సమావేశం విజయవంతం




ఎల్ బి నగర్, 2 జూన్ (నగర నిజం) : తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ (టి వై టి సి సి) ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్‌లో ఘనంగా విజయవంతంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి యోగా ఉపాధ్యాయులు, ట్రైనర్లు, సభ్యులు పెద్ద ఎత్తున హాజరై సమావేశంలో చురుకుగా పాల్గొన్నారు.సమావేశంలో యోగా ఉపాధ్యాయుల సంక్షేమం, యోగా విద్యాభివృద్ధి, యోగా ప్రచారం, ఆయుష్ రంగంలో ఉపాధి అవకాశాలు, సంస్థ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడిస్తూ సంస్థను మరింత బలోపేతం చేయడానికి పలు విలువైన సూచనలు చేశారు.గత ఏడాది కాలంలో సంస్థ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు, సభ్యత్వ విస్తరణ, ఆర్థిక నివేదిక, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను జనరల్ బాడీ ముందుంచి చర్చించి ఆమోదించారు.ఈ సమావేశానికి ప్రముఖ యోగా గురువులు సత్యారెడ్డి, రవి కిషోర్, సి వీ రావ్, రాజు, ఆచార్య రమేష్ గురూజీ, పిళ్ళై, రవి కుమార్, విశ్వ, నాగేశ్వర్ రావ్, కోటేశ్వర్ రావ్, ఓం ప్రకాష్, గోమాత సురేష్, రామారావు, శ్రీదేవి, గౌతమ్ ధన్వాల్, సురేందర్, శ్రీనివాస్, అనంత లక్ష్మి, మధుమాల మాతాజీ, మల్లారెడ్డి, బీరెల్లి చంద్రారెడ్డి, ఇస్మాయిల్ గురూజీ, సత్యం, నవీన్ కుమార్ వల్లోజుతో పాటు సుమారు 150 మంది యోగా ఉపాధ్యాయులు, ట్రైనర్లు, సభ్యులు పాల్గొన్నారు.యోగా ఉపాధ్యాయుల గౌరవం, గుర్తింపు, వృత్తిపరమైన అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని సభ్యులు సంకల్పించారు. సంస్థను మరింత బలోపేతం చేస్తూ భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించేందుకు పలు ముఖ్య తీర్మానాలను ఆమోదించారు.ఈ సందర్భంగా సంస్థ తదుపరి పదవీకాలానికి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునే ఎన్నికల ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించారు. ప్రముఖ యోగ గురువులు సి వీ రావ్, ప్రభాకర్, చలపతి రావు, రాజు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలలో బ్రిజ్ భూషణ్ పురోహిత్ అధ్యక్షుడిగా, పోలిశెట్టి నాగేశ్వర్ రావ్ జనరల్ సెక్రటరీగా, ఆచార్య రమేష్ గురూజీ కోశాధికారిగా ఎన్నికయ్యారు. వారికి టి వై టి సి సి యోగా గురువుల తరపున సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులు, ప్రతినిధులు, అతిథులు, వాలంటీర్లు, మద్దతుదారులకు సంస్థ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.





# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నాగోల్; జూన్, 2 (నగర నిజం)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీ మరియు ఇతర ప్రదేశాల్లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్,సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,అధ్యక్షులు తూర్పటి చిరంజీవి,రంగేశ్వరి,సతీష్ యాదవ్,సుధాకర్ చారి,పల్లె సీతారాములు,ఈశ్వరయ్య,ఉమ,లక్ష్మి,రేవంత్ గౌడ్,శివ,శ్యామ్ సుందర్,శ్రీనివాస్ రెడ్డి,రమేష్,శంకర్,నర్సింహా చారి మరియు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపూర్ గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

బస్వాపూర్; జూన్, 2 (నగర నిజం) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బస్వాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన సర్పంచ్ బానోత్ లింగం మాట్లాడుతూ.. ఎందరో అమరుల బలిదానం, సబ్బండ వర్ణాల యోగదానం, నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ ఫలితమే.. ఈ మన తెలంగాణ. దశాబ్దాల కలను సహకారం చేసుకున్న మహోన్నత రోజు... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, త్యాగాలు, ఉద్యమ వీరుల అంకితభావానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ రాష్ట్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మరియు, బస్వాపూర్ గ్రామానికి చెందిన తాటిపాముల చైతన్య ,మల్లేశంకి ఐఐటి బాసర అర్హత సాధించడంతో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో సర్పంచ్ మరియు పాలకవర్గం, ఉపాధ్యాయులు,శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ఉప సర్పంచ్ తాటిపాముల ప్రవీణ్ , పంచాయతీ కార్యదర్శి రేఖ వార్డ్ సభ్యులు బండి సంపత్, సానది అనూష, పుల్లూరి నవీన్, మోతుకుల రంజిత్, దండబోయిన రాజు, మాజీ సర్పంచ్ ఏడబోయిన సత్తయ్య, తాటిపాముల శ్రీనివాస్, హుస్నాబాద్ రైతు ఆత్మ కమిటీ డైరెక్టర్ తాటిపాముల లింగం, కోహెడ మార్కెట్ డైరెక్టర్ బిజుగా యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాడేం శంకర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీ నాయకులు , ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్ లు, సీఏ లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉమార్ ఖాన్ గూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఉమార్ ఖాన్ గూడ, 2 జూన్ (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమార్ ఖాన్ గూడలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ హోదాలో రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ఉద్యమ స్ఫూర్తి, వేలాది మంది త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్షలను నిలబెట్టే దిశగా తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.యువత భవిష్యత్తు, రైతు సంక్షేమం, తెలంగాణ అభ్యున్నతి కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజలతో కలిసి పనిచేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను స్మరించుకుంటూ, మాజీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ సేవలను గుర్తుచేశారు. మన భాష, మన యాస గర్వంగా నిలిచిన ఈ రోజు తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమైనదని అన్నారు.కార్యక్రమంలో నల్ల మల్లారెడ్డి, నల్ల బలవంత్ రెడ్డి, వయ్యాల లక్ష్మారెడ్డి, తూల శంకరయ్య గౌడ్, బిక్కిమల్ల వెంకటేష్ గుప్తా, పండుగల రాము, పుట్టల దీక్షిత్, చింతాల విఘ్నేశ్వర్, పృథ్వి తేజ, దత్తు పిండి గిండీ, పంది మురళి, గడ్డం శేఖర్ పాల్గొన్నారు. మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.